సూర్య
నేటి దినపత్రిక
శనివారం
17 ఫిబ్రవరి
2024
పేజీలు 8
పల్నాడు జిల్లా




- ఎంపి కృష్ణదేవరాయలుతో భేటీ
- 22న టిడిపిలో చేరనున్న 'ఎంపి లావు'
- పల్నాడు అసెంబ్లీ సీట్లపై కసరత్తు
- ఎంపి లావు బాటలోనే 'జంగా' పయనం..?
- జంగా,యరపతినేని సయోధ్య కోసం ఎంపి లావు
- 'జంగా'కు పార్టీలో ప్రాధాన్యత ఇవ్వాలని నిర్ణయం
- పెదకూరపాడుకు సెగ్మెంట్‌కు భాష్యం ప్రవీణ్
- కొమ్మాలపాటి శ్రీధర్‌కే ఇవ్వాలంటున్న స్థానిక నేతలు
- వారంలో 7 సీట్ల అభ్యర్థుల ప్రకటనకు టిడిపి సన్నాహాలు







# పల్నాడు జిల్లాపై.. చంద్రబాబు సమీక్ష

## గతానికి భిన్నంగా అభ్యర్థుల ఎంపిక

**నేటి దిన పత్రిక సూర్య బ్యూరో,పల్నాడు జిల్లా**

గెలుపే లక్ష్యంగా బరిలోకి దిగుతోన్న టిడిపి పల్నాడు జిల్లాను కైవశం చేసుకోవాలన్న భావనతో టిడిపి అధినేత చంద్రబాబు పల్నాడు జిల్లాపై సమీక్ష చేస్తున్నట్లు తెలుస్తోంది. 2019 ఎన్నికల్లో ఏడు నియోజకవర్గాలను కైవశం చేసుకున్న నేపథ్యంలో ఈ తఫా ఏ విధంగానైనా పల్నాడును కైవశం చేసుకునేందు పల్నాడు నేతలతో సమీక్షలు చేస్తున్నారు. ఈనేపథ్యంలో నర్సరావుపేట ఎంపి లావు కృష్ణదేవరాలు చంద్రబాబును కలిసినటు&ంల తెలుస్తోంది. ఇటీవల వైసిపికి రాజీనామా చేసిన లావు కృష్ణదేవరాయలు చంద్రబాబును కలిసి తాను పార్టీలో చేరే విషయం గురించి చర్చించినట్లు సమాచారం. తన వెంట ఎవరు వస్తున్నఆరన్న విషయాన్ని చంద్రబాబుకు వివరించినట్లు తెలుస్తోంది. ఆయనతో పాటుగా వినుకొండ మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లిఖార్జునరావు, ఎమ్మెల్సీ జంగా కృష్ణమూర్తి కూడా టిడిపి చేరే అవకాశాలు ఉన్నట్లు పుకార్లు వ్యాపించాయి. అయితే గురజాల నియోజకవర్గానికి చెందిన ఎమ్మెల్సీ జంగా కృష్ణమూర్తి, గురజాల టిడిపి ఇన్‌చార్జి, మాజీ ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివానరావుఃలు గత రెండున్నర దశాబ్దాలుగా రాజకీయ ప్రత్యర్థులు. ఈ నేపథ్యంలో జంగా, యరపతినేని మధ్య సయోద్య కుదిర్చి పార్టీలో క్రియాశీలకంగా వ్యవహరించే విధంగా చూసే బాధ్యత మిగతా 3వ పేజీలో

### పల్నాడులో మొదలైన...

# సంకుల సమరం

## ఎంపి అభ్యర్థులు ఖరారుతో మొదలైన పల్నాటి యుద్ధం

- బీసీ అభ్యర్థి అనిల్ రాకతో మారిన సీన్
- సామాజిక వార్గాల వారీగా చూస్తే వైసిపి స్ట్రాంగ్
- కృష్ణ దేవరాయలుకు కత్తిమీద సామేనంటోన్న వైనం
- యాదవ సామాజిక ఓటర్లు 1.50 లక్షలు ఉన్నట్లు అంచనా
- ఏడు నియోజకవర్గాలలో వైసిపి ఎమ్మెల్యేలే
- చంద్రబాబును కలిసిన డాక్టర్ అరవిందబాబు
- నర్సరావుపేట టిడిపి అభ్యర్థిగా చదలవాడ ఖాయం

**నేటి దిన పత్రిక సూర్య బ్యూరో, పల్నాడు జిల్లా**

పల్నాటి సమరం మొదలు కానుంది. ప్రధాన పార్టీలకు సంబంధించిన ఎంపి, ఎమ్మెల్యే అభ్యర్థులు దాదాపుగా ఖరారు అయినట్లేనని తెలుస్తోంది. ఇప్పటి వరకు టిడిపి సంబంధించి పెదకూరపాడు, నర్సరావుపేట అభ్యర్థులు ఖరారు కాని నేపథ్యంలో మార్పు ఉంటుందేమోనన్న భావనతో టిడిపి కేడర్ ఉంది. అయితే దాదాపుగా చదలవాడ అరవిందబాబుకే అభ్యర్థుత్వం ఖరారు అయినట్లుగా సమాచారం అందుతోంది. దీంతో రెండు పార్టీలకు సంబంధించిన అభ్యర్థులు ఖరారు కావడంతో ఎన్నికల కోడిపోరు మొదలు కానుంది. బ్రహ్మనాయుడు, మిగతా 3వ పేజీలో



## విలేకరులపై దాడులు చేస్తే కఠిన చర్యలు తీసుకోవాలి: గురజాల పాత్రికేయులు



గురజాల, మేజర్‌న్యూస్

అమరావతి లో ఈనాడు విలేకరి పరమేశ్వరరావు పై ఇసుక మాఫియా చేసిన దాడిని ఖండిస్తూ గురజాల గాంధీ బొమ్మ సెంటర్ వద్ద నుండి అంబేద్కర్ కూడలి వరకు శాంతియుత ర్యాలీ నిర్వహించారు. స్థానిక అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అంబేద్కర్ విగ్రహం వద్ద తమ నిరసన తెలిపారు. అనంతరం డివిజన్ కేంద్ర కార్యాలయంలో డిటి వెంకటేశ్వర్లుకు, తహసీల్దారు అశోక్ కుమార్ రెడ్డికి వినతి పత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా పాత్రికేయులు మాట్లాడుతూ విలేకరులపై దాడులు చేస్తే అధికారులు కట్టిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గురజాల మండల ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు షేక్ సైదా, సీనియర్ పాత్రికేయులు అలరాజు, సుబ్రహ్మణ్యం, నాగుల మీరా, జంపుల శ్రీనివాసరావు, కొత్తపల్లి. శ్రీనివాసరావు, కడియం. వేదమణి,ఏచూరీ మణిదీప్, పోటు. ఏసుబాబు,రెంటాల నాగేశ్వ రరావు, తన్నేటి.బుచ్చిబాబు, కేతిరెడ్డి బాలకృష్ణారెడ్డి, శ్రీనివాసరావు పాల్గొన్నారు.

## దుర్గి జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ గా ప్రసాద్



దుర్గి, మేజర్‌న్యూస్

మండల కేంద్రమైన దుర్గి ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ గా ఆర్ వి ఎస్ ప్రసాద్ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు నిన్నటి వరకు పనిచేసిన రమణ గత నెలలో పదవి విరమణ చేయడంతో కళాశాలలో అర్థశాస్త్ర అధ్యాపకునిగా పనిచేస్తున్న ఆర్వీఎస్ ప్రసాదుకు.. ఉన్నదా అధికారులు ప్రిన్సిపాల్ గా ఇన్చార్జి బాధ్యతలు చేపట్టే విధంగా ఆదేశాలు జారీ చేశారు దీనిలో భాగంగా ఆయన బాధ్యతలు చేపట్టారు ఈ సందర్భంగా దుర్గి చైర్మన్ వెలిదండి గోపాలు అధ్యాపకులు గ్రామ పెద్దలు అభినందించారు శాలువాలతో పూలదండలతో సత్కరించారు .

## జేఈఈ మెయిన్స్ లో గీతాంజలి విద్యార్థుల ప్రతిభ

వినుకొండ, మేజర్‌న్యూస్



2024 జై ఈ ఈ మెయిన్స్ లో తమ పాఠశాల పూర్వ విద్యార్థులు అత్యుత్తమ ప్రతిమ కనబరిచి 99.45, 99.30 పర్సంటేజ్ సాధించి ప్రతిభ కనపరిచారని గీతాంజలి స్కూల్ విద్యాసంస్థల డైరెక్టర్ ఎండ్లూరి లక్ష్మణ్ కిషోర్ తెలిపారు. తమ పాఠశాలలో విద్యనభ్యసించిన ఎం లహరి, మహీధర్ నాయక్ లు ఇటీవల జరిగిన మెయిన్స్ లో ఉత్తమ ఫలితాలు సాధించారని వారికి ఆయన అభినందనలు తెలిపినట్లు వివరించారు. తమ విద్యార్థులు అన్ని పోటీ పరీక్షలలో ఫలితాలు సాధించి తమ పాఠశాలకు విద్యార్థుల తల్లిదండ్రులకు వారు ఎవరి గ్రామాలకు పేరు ప్రతిష్టలు చేస్తున్నారని వారు అత్యుత్తమ ఫలితాలు సాధించేందుకు పునాదులు వేసిన అధ్యాపక బృందానికి వారి కృషికి సహకరించిన విద్యార్థులు తల్లిదండ్రులకు అభినందనలు తెలిపారు.

## పత్తి సుబ్బారావు మృతి

నాదెండ్ల, మేజర్‌న్యూస్



నాదెండ్ల మండలం సంకు రాత్రి పాడు గ్రామానికి చెందిన పత్తి సుబ్బారావు అనారోగ్యం కారణంగా శుక్రవారం ఉదయం పరమపదించారు. విషయం తెలుసుకున్న చిలకలూరిపేట నియోజకవర్గ సమన్వయకర్త మల్లెల రాజేష్ నాయుడు ఆదేశాల మేరకు వారి అన్నగారైన మల్లెల కోటేశ్వరరావు గ్రామానికి వెళ్లి సుబ్బారావు పార్థివ దేహం వద్ద నివాళి అర్పించారు. 10,000వేల రూపాయల ఆర్థిక సాయం అంద చేసారు. సుబ్బారావు కుటుంబ సభ్యులను పరామర్శించి, అండగా ఉంటా మని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ జెట్టి నాగమణి, పత్తి వెంకట్, ఇక్కుర్తి శ్రీనివాసరావు, ఘంటా వెంకటేశ్వర్ రెడ్డి, కట్టిపోయిన వీరాస్వామి, మేడిశెట్టి సాంబయ్య, జెట్టి బొల్లయ్య, కొసన బ్రహ్మానాయుడు, తులం గోవిందు, బొంత రమణయ్య, మిరియాల సురేష్, చంటి తదిత రులు సుబ్బారావు పార్థివదేహానికి నివాళులర్పించిన వారిలో ఉన్నారు...

# సత్తెనపల్లి వైకాపా కార్యాలయం వద్ద ఉద్రిక్తత







సత్తెనపల్లి ప్రతినిధి, మేజర్‌న్యూస్

రాష్ట్ర ప్రభుత్వం వెంటనే 25 వేల టీచర్ పోస్టులు భర్తీ కి మెగా డీఎస్సీని ప్రకటించాలని డిమాండ్ చేస్తూ... యువజన కాంగ్రెస్ కార్యకర్తలు పెద్ద ఎత్తున శుక్రవారం సత్తెనపల్లి నియోజకవర్గ వైకాపా కార్యాలయం ముట్టడికి ప్రయత్నించారు. నిరుద్యోగులను మోసగించిన జగన్, డౌన్...డౌన్ అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. కేవలం 6000 పోస్టులు చూపిస్తూ మెగా డీఎస్సీ వేసామని గొప్పలు చెప్పుకుంటున్న జగన్, జాబు క్యాలెండర్ ను వెంటనే విడుదల చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ క్రమంలో కాంగ్రెస్ కార్యకర్తలు పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ.. డౌన్ డౌన్ సీఎం, డౌన్ డౌన్ జగన్.. అంటూ కేరింతలు కొట్టారు. పరిస్థితి గమనించిన పోలీసులు రంగ ప్రవేశం చేసి కాంగ్రెస్ కార్యకర్తలను అక్కడి నుంచి పంపిం చారు. అయితే కాంగ్రెస్, వైయస్సార్ కాంగ్రెస్ కార్యకర్తలు పోటాపోటీగా నినాదాలు చేస్తూ... కొద్దిసేపు ఉద్రిక్తత వాతావరణానికి తెర లేపారు. పరిస్థితిని గమనించిన పట్టణ సీఐ ప్రభాకర్ రావు, ఎస్సై సంధ్య, తమ సిబ్బందితో కలిసి కార్యకర్తలను అక్కడ నుంచి పోలీసు వాహనాల ద్వారా స్టేషన్ కు తరలించారు. ఇరు పార్టీలకు చెందిన కార్య కర్తలు పోటా పోటీగా నినాదాలు చేస్తూ వైకాపా కార్యాలయం వద్ద కొద్దిసేపు హల్, చల్ చేశారు. పరిస్థితిని చక్కదిద్దేందుకు పోలీసులు నానా యాతన పడాల్సి వచ్చింది.

# "దేశం" పార్టీ ఆధ్వర్యంలో దళిత చైతన్య యాత్రలు

సత్తెనపల్లి ప్రతినిధి, మేజర్‌న్యూస్



సత్తెనపల్లి నియోజకవర్గం, రాజుపాలెం మండలం, ఇనిమెట్ల గ్రామంలో గ్రామ తెలుగుదేశం పార్టీ నాయకులందరిని కలుపుకొని దళిత చైతన్య యాత్రలు నిర్వహించారు. శుక్రవారం జరిగిన ఈ యాత్రలో భాగంగా జగన్మోహన్ రెడ్డి దళితులను మోసం చేస్తున్న విధానాన్ని వారు కరపత్రాలు ద్వారా ప్రచారం చేశారు. ఇంటింటికి తిరిగి కరపత్రాలను పంపిణీ చేశారు. రానున్న ఎన్నికల్లో తెలుగు దేశం పార్టీని గెలిపించాలని వారి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు పల్లపాటి పెద్దిరాజు, మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు శనగ పూల వెంకయ్య, గ్రామ పార్టీ నాయకులు పచ్చ జవహర్, గణేష్ వెంకట్రావు, చుండు కోటేశ్వరరావు, పారా పద్మారావు, పులి గురవయ్య, గణేష్ రత్తయ్య బాబు, వలి, సైదా, గోపి, గ్రామ ఎస్సీ నాయకులు బొక్క రాంబాబు, గడ్డిపత్తి నాగరాజు, పెద్ద నాగయ్య, చిన్న నాగయ్య, లింగాల కిషోర్, సాగర్, నల్లకోటయ్య, వెంకట్రావు, మల్లికార్జునరావు,కవీశ్వరులు ఏకుల వీరస్వామి, పరుచూరి సురేషు, మండల నాయకులు వాసా వాసా వెంకటేశ్వర్లు, శనగ పూల నరసింహారావు, చాట్ల దేవదాసు, కష్టాల దాసు, గడ్డిపర్తి ఏసురాజు, గడ్డిపర్తి సాంబయ,ఎస్సీ సెల్ నాయకులు బొజ్జ కాంతారావు, చిలుక చంటి,వెలిశాల వెంకట్రావు,బండారు ఏలియా,జంగాల శ్రీనివాస్, బొలమాల ప్రభుదాస్, చేవూరి నకిలీ రామారావు జయరావు, చిలక మనోహర్, పాల్గొని కరపత్రాలతో ప్రచారం నిర్వహించారు.

## అమ్మ సన్నిధిలో బ్రహ్మా రెడ్డి పూజలు



దుర్గి, మేజర్‌న్యూస్

మాచర్ల టిడిపి ఇన్చార్జి జూలకంటి బ్రహ్మారెడ్డి శుక్రవారం రాష్ట్రంలో ప్రసిద్ధి చెందిన శ్రీ నిదానంపాటి అమ్మవారి సన్నిధికి వచ్చి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు ఆలయ అర్చకులు ఆయనను సాదరంగా ఆహ్వానించి వేదమంత్రాలతో శాలువాలు కప్పి ఘనంగా సత్కరించారు కార్యక్రమంలో పలువురు టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు .

## అన్నదాతా.. సుఖీభవా..

**- రాజేష్ నాయుడువిజయీభవా... అంటున్న నియోజకవర్గ ప్రజానీకం**



చిలకలూరిపేట మేజర్ న్యూస్

చిలకలూరిపేట పట్టణంలోని అడ్డరోడ్డు సెంటర్ లో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ చిలకలూరిపేట నియోజకవర్గ సమన్వయకర్త మల్లెల రాజేష్ నాయుడు ఏర్పాటుచేసిన జగనన్న ఉచిత భోజన క్యాంటీన్ నిత్యం వందలాదిమంది పేదల ఆకలి తీరుస్తోంది. మన ఊరు.. మన రాజేష్... విజయీభవా... అంటూ చిలకలూరిపేట నియోజకవర్గ ప్రజానీకం నినదిస్తోంది. ఈ కార్యక్రమంలో 28వ వార్డ్ యూత్ ప్రెసిడెంట్ పఠాన్ సుభాని ఖాన్, షుకురు, కరిముల్లా, రాజశేఖర్, ముల్లా, షేక్ అమానుల్లా, సత్తార్, షేక్ దరియావలి, బేరింగ్ జానీ, షేక్ గౌస్, షేక్ బాషా పలువురు శుక్రవారం సేవలందించారు.

# ల్యాండ్ టైటలింగ్ చట్టం 2023 ను వెంటనే రద్దు చేయాలి

సత్తెనపల్లి ప్రతినిధి, మేజర్‌న్యూస్



సత్తెనపల్లి తాలూకా కోర్టు న్యాయ దేవత విగ్రహం వద్ద ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ న్యాయవాదులు కొనసాగుతున్న రిలే నిరాహారదీక్షలు శుక్రవారం కూడా జరిగాయి. సామాన్య ప్రజలకు తీవ్ర ఇబ్బంది గురి చేసే ల్యాండ్ టైటలింగ్ చట్టం -2023 ను వెంటనే రద్దు చేయాలని సత్తెనపల్లి బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షుడు కొల్లా వెంకటేశ్వరరావు డిమాండ్ చేశారు. ఈ రిలే దీక్షా శిబిరాన్ని కొల్లా వెంకటేశ్వరరావు ప్రారంభించి మాట్లాడారు. ఈ దీక్షా శిబిరంలో న్యాయవాదులు బి.ఎల్.చిన్నయ్య, చావా బాబురావు, ఉడుముల విద్యాసాగర్ రెడ్డి,ఆకుల నాగార్జున,గుర్రం పవన్, గుమస్తా శ్యాముల్ కూర్చున్నారు. బార్ అసోసియేషన్ కార్యదర్శి సందెపోగు బాబురావు, ఉపాధ్యక్షులు చిన్నం మణిబాబు, సీనియర్ న్యాయవాదులు కళ్ళం వీరబాస్కరరెడ్డి, దివ్వెల శ్రీనివాసరావు, నరిశేటి వేణుగోపాల్, బత్తుల ఆదినారాయణ, బొక్క సంగీతరావు, రాజశేఖరుని గోపాల కృష్ణమూర్తి, జూపల్లి శేషయ్య, చిట్టా విజయ భాస్కరరెడ్డి, బుతూకురి రామిరెడ్డి, గంగూరి అజయ్, పూదోట రాజు, తవ్వా హరినాథ్, చలువాది చిన సత్యనారాయణ, గంపా మదన గోపాల్, న్యాయవాద గుమస్తాల సంఘ అద్యక్షులు మర్రి నరసింహారావు, వలి, విశ్రాంతి ఉపాధ్యాయుడు, జక్కుల లక్ష్మీనారాయణ పాల్గొని దీక్షకు సంఘీభావం తెలిపారు. ఈసందర్భంగా న్యాయవాదుల ఐక్యత వర్ధిల్లాలి,సామాన్య ప్రజలకు ఇబ్బంది పెట్టే ల్యాండ్ టైటలింగ్ చట్టం 2023 ను వెంటనే రద్దు చేయాలి అని న్యాయవాదులు నినాదాలు చేసారు. ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు చేసేవరకు న్యాయవాదుల పోరాటం కొనసాగిస్తామని సత్తెనపల్లి బార్ అసోసియేషన్ ప్రకటించింది.

# పల్నాడు జిల్లాపై చంద్రబాబు సమీక్ష

(మొదటి పేజీ తరువాయి)

కూడా లావు శ్రీకృష్ణదేవరాయలుకే చంద్రబాబు అప్పజెప్పినట్లు సమాచారం అందుతోంది. ఇదిలావుండగా, వైసిపిలో బీసీ అధ్యయన కమిటీ ఛైర్మన్‌గా, బీసి విభాగం అధ్యక్షునిగా, ఎమ్మెల్సీగా, శాసనమండలి విప్‌గా వివిధ పదవులు నిర్వహిస్తున్న జంగా కృష్ణమూర్తికి సరైన ప్రాతినిధ్యం కల్పించాలని ఎంపి శ్రీకృష్ణదేవరాయలు చంద్రబాబును అడిగినట్లు తెలుస్తోంది. ఈక్రమంలో వైసిపి ఎంపి అభ్యర్థిగా యాదవ కమ్యూనిటీకి చెందిన అనిల్ కుమార్ యాదవ్‌ను రంగంలోకి దించిన నేపథ్యంలో పార్లమెంట్ పరిధిలో ఒక అసెంబ్లీకి బీసీ అభ్యర్థిని దించితే సామాజిక సమీకరణం బాగుంటుందన్న భావనను కృష్ణదేవరాయలు చంద్రబాబు వద్ద వ్యక్తం చేసినట్లు తెలుస్తోంది. దీంతో అనిల్ కుమార్ యదవ్ సామాజిక వర్గంకు చెందిన జంగా కృష్ణమూర్తికి అవకాశం కల్పించాలని కూడా కోరనట్లు సమాచారం అందుతోంది. ఈతరుణంలో చిలకలూరిపేట,వినుకొండ ,మాచర్ల ,సత్తెనపల్లి నియోజకవర్గంకు సంబంధించిన ఇప్పటికే అభ్యర్థులను ఖరారు చేసినట్లు భావిస్తున్న తరుణంలో మరో మూడు నియోజకవర్గాలకు స్పష్టత నివ్వాల్సి ఉంది.

**జంగాకు కీలక పదవి ఇవ్వనున్నారా..?**

వైసిపి ఎమ్మెల్సీ జంగా కృష్ణమూర్తి టిడిపిలో చేరనున్నఆరన్న ప్రచారం జోరుగా సాగుతోన్న నేపథ్యంలో కృష్ణదేవరాయలుతో ఈ నెల 22న టిడిపి చేరనున్నట్లుగా ప్రచారం జరుగుతోంది. పార్టీలో చేరిన తరువాత జంగాకు కీలక పదవి అప్పగించేందుకు చంద్రబాబు తెలిపినట్లు సమాచారం అందుతోంది.ముఖ్యంగా అసెంబ్లీ బరిలోనే దించాలని భావిస్తున్న తరుణంలో ఆయనను ఎక్కడి నుంచి పోటీ చేయించే అంశాన్ని టిడిపి అధినేత చంద్రబాబు యోచిసున్నట్లు సమాచారం.ఒక వేళ అసెంబ్లీకి అవకాశం కలగక పోతే కీలక పదవి ఇచ్చఏ విధంగా చర్యలు తీసుకునే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది.అదే విధంగా వినుకొండ మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లికార్జునరావుకు అధికారంలోకి వస్తే కార్పోరేషన్ పదవి లభించే అవకాశం ఉన్నట్లు చెపుతున్నారు.

**పెదకూరపాడుకు భాష్యం ప్రవీణ్ దాదాపు ఖరారు:**

నర్సరావుపేట పార్ల మెంట్ నియోజకవర్గంలో అన్నఈ స్థానాలను కౌవశం చేసుకునే వ్యూహంలో భాగంగా పెదకూపాడు నియోజకవర్గంకు భాష్యం ప్రవీణ్ పేరు దాదాపుగా ఖరారు చేసినట్లుగా సమాచారం అందుతోంది. అయితే మాజీ ఎమ్మెల్యే కొమ్మాలపాటి శ్రీధర్‌కే అవకాశం ఇవ్వాలని స్థానిక టిడిపి నేతలు అధినేత చంద్రబాబుకు విన్నవించినట్లు తెలుస్తోంది.

## అనిల్ కుమార్ వచ్చిన రోజే యాదవ సామాజిక వర్గంపై దాడులు: బ్రహ్మారెడ్డి



**మాచర్ల, మేజర్ న్యూస్ :** మాజీ మంత్రి, వైసిపి నాయకులు నర్సరావుపేట పార్లమెంట్ అభ్యర్థి అనిల్ కుమార్ యాదవ్ మాచర్ల వచ్చిన రోజే గిఫ్ట్‌గా యాదవ్ సామాజిక వర్గంపై దాడులు చేయటం వైకాపా నాయకుల ఆరాచకత్వానికి పరాకాష్ట అని తెలుగుదేశం పార్టీ ఇన్చార్జీ జూలకంటి బ్రహ్మారెడ్డి అన్నారు. స్థానిక పార్టీ కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో జూలకంటి బ్రహ్మారెడ్డి మాట్లాడుతూ గురువారం దుర్గి మండలంలో వైకాపా నాయకులు తెలుగుదేశం పార్టీకి చెందిన యాదవ సామాజిక వర్గానికి చెందిన వారిపై అత్యంత దారుణంగా దాడి చేసి వారిని చంపే ప్రయత్నం చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. పోలీసులు సహకారం అందిస్తుండటం వలనే వైసిపి నాయకులు మాచర్ల నియోజకవర్గంలో దాడుల మీద దాడులు చేస్తున్నట్లు స్పష్టం చేశారు. యాదవ సామాజిక వర్గానికి చెందిన నాయకులు, ఈ ప్రాంతంలో ఎంపిగా పోటి చేయాలనే నాయకుడు మాచర్ల వచ్చిన రోజే ఆయనకు గిఫ్ట్ అదే సామాజిక వర్గంపై దాడులు చేయటం జరిగిందన్నారు. రానున్న ఎన్నికలలో యాదవ సామాజిక వర్గం ఓట్లు బలంగా ఉన్నాయనే ఇక్కడ పోటీ చేసేందుకు వచ్చిన అనిల్ కుమార్ యాదవ్ కు వారి సామాజిక వర్గంపై దాడులు జరుగుతుంటే బాధ అనిపించటం లేదన్నారు. తోడలు కొట్టటం, మీసాలు తిప్పటం కారు, సొంత సామాజిక వర్గంపై దాడులు జరుగుతుంటే అనిల్ కుమార్ యాదవ్ స్పందించకపోవటం దురదృష్టకరమన్నారు. సమావేశంలో దేశం పార్టీ నాయకులు వై కేశవరెడ్డి, రవి, కొమెర దుర్గారావు, నేరేటి వీరస్వామి, రాంబాబు, బాబు ఖాన్, వజ్రం నాయక్, మధు, గుండాల శ్రీను, పి అంజయ్య, బ్రహ్మాయ్య తదితరులు పాల్గొన్నారు.

## వైసిపి పార్లమెంట్ కార్యాలయం ప్రారంభం




**నరసరావుపేట మేజర్ న్యూస్ :** నరసరావుపేట పలనాడు రోడ్‌లో ఏర్పాటు చేసిన వైసిపి పార్లమెంట్ కార్యాలయాన్ని పార్లమెంట్ ఇంచార్జ్ అనిల్ కుమార్ యాదవ్ శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నరసరావుపేట లాంటి మంచి ప్రాంతానికి పార్లమెంట్ సభ్యుడిగా పంపించిన ముఖ్యమంత్రి జగనన్నకు ధన్యవాదాలు తెలిపారు. శాసనసభ్యులందరిని కలుపుకుని పోతానని, ప్రజలందరికీ అందుబాటులో ఉంటానని అన్నారు. తక్కువ సమయం ఉన్నప్పటికీ, ఎక్కువ మందిని కలిసి అన్ని గ్రామాల్లో పర్యటిస్తానన్నారు. నరసరావుపేట పార్లమెంట్ లోనో 7నియోజకవర్గాల ప్రజలందరు ఆదరించాలని కోరుకుంటున్నానన్నారు. మంచి పార్లమెంట్ సభ్యుడిగా, జగన్మోహన్ రెడ్డికి విధేయుడిగానే ఉంటానన్నారు. నెల్లూరు జిల్లా నుండి ఒక నమ్మకంతో పల్నాడు ప్రాంతానికి వచ్చాను,మీ బిడ్డగా దీవెనెలు ఇవ్వాలని కొరుకుంటున్నా నన్నారు. తొందరలోనే ఎమ్మెల్యేతో షెడ్యూలును వేసుకుని పార్లమెంట్ వ్యాప్తంగా పర్యటిస్తానన్నారు. ఈ కార్యక్రమంలో నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు.

## విలేఖరులపై దాడులు హేయం: ఏపీయూడబ్ల్యూజే

**మాచర్ల టౌన్, మేజర్ న్యూస్ :** ఇసుక అక్రమాల గురించి వార్తలు రాసిన ఈనాడు విలేఖరి పరమేశ్వరరావు పై దాడి చేసిన వారిని వెంటనే ఆరెస్టు చేయాలని, వారిని కఠినంగా శిక్షించాలని మాచర్ల నియోజకవర్గం ఎపియుడబ్ల్యూజె ఆధ్వర్యంలో మాచర్ల పట్టణంలో శు క్రవారం నిరసన ర్యాలీ నిర్వహించారు. తహశీల్దార్ కార్యాలయం వద్ద విలేఖరులు పెద్ద ఎత్తున ఆందోళన చేపట్టారు. పాత్రికేయులు చేపట్టిన ఆందోళనకు సిపిఐ, సిపిఎం, సిటియు, కాంగ్రెస్ ప్రజా సంఘాలు మద్దతు తెలిపి ప్రత్యక్ష ఆందోళనలో పాల్గోన్నారు. ఆందోళనలో పాల్గోన్న వారిని ఉద్యేశించి కాంగ్రెస్ పార్టీ నాయకులు రామచంద్రారెడ్డి, సిపిఎం పల్నాడు జిల్లా నాయకులు అంజనేయులునాయక్, బండ్ల మహేష్ లు, సిపిఐ నాయకులు శ్రీనివాసరెడ్డి, ఎం సిపిఐ నాయకులు అబ్రహం లింకన్ మాట్లాడుతూ ఈనాడు విలేఖరిపై దాడి చేసిన వారిని పోలీసులు వెంటనే ఆరెస్టు చేయాలన్నారు. మరోసారి విలేఖర్లపై దాడులు చేయకుండా ఉండేలా ప్రభుత్వం అవసరమైన కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. పత్రికా స్వేచ్ఛను కాపాడవలసిన ప్రభుత్వం విలేఖరులపై దాడులు జరుగుతుంటే చోద్యం చూస్తుందన్నారు. ప్రభుత్వ పెద్దల ఆధ్వర్యంలో జరిగే ఇసుక అక్రమాలను వెలుగులోకి తెచ్చేందుకు జరిగిన ప్రయత్నాలు అనేక దశలు దాటిన తరువాత హైకోర్టు గుర్తించే స్థాయి వచ్చిందన్నారు. ఈ దశలో సదరు వార్తను సేకరించేందుకు ప్రయత్నం చేసిన ఈనాడు విలేఖరి ప్రయత్నాన్ని అక్రమార్కులు జీర్ణించుకోలేక దాడులు చేసారని ఆగ్రహం వ్యక్తం చేశారు. తాము, తమ పార్టీ పాత్రికేయులకు అన్ని వేళలలో పూర్తి అండగా ఉంటుందని మద్దతు తెలిపారు. అనంతరం డిప్యూటి తహశీల్దార్ వాణికి వినతిపత్రాన్ని అందజేశారు. కార్యక్రమంలో ఐజెయు కౌన్సిల్ సభ్యులు గాడిపర్తి శ్రీనివాసరావు, ఎపియుడబ్ల్యూజె నియోజకవర్గ అధ్యక్ష, కార్యదర్శులు కొత్తమాసు శ్రీరామమూర్తి, కరీముల్లా, కోశాధికారి బూతుకూరి చంద్రారెడ్డి, గౌరవ అధ్యక్షులు రాచమంటి ఆదివిష్ణుయాదవ్, జిల్లా నాయకులు ఎం రాంబాబు, పటాన్ జాన్ ఖాన్, వై రామచంద్రారెడ్డి, పాత్రికేయులు కిరణ్ కుమార్, బాహటం శేషు, తుమ్మెపల్లి సాంబశివరావు, ఉప్పుతోళ్ళ రమేష్, ఉప్పు ప్రసాద్ తదితర పాత్రికేయులు పాల్గొన్నారు.

## వైసిపికి రాజీనామా చేసిన కౌన్సిలర్ మదార్ సాహెబ్

**మాచర్ల టౌన్, మేజర్ న్యూస్:** పార్టీలో సరైన గుర్తింపు లభించటం లేదంటూ వైకాపా కౌన్సిలర్ మదార్సాహెబ్ ఆ పార్టీకి శుక్రవారం రాజీనామా చేశారు. మదార్ సాహెబ్ ఆయన నివాసంలో విలేఖరులతో మాట్లాడుతూ వైకాపా పార్టీలో పేరుకే కౌన్సిలర్గా ఉంటున్నానని, వైకాపాలో సామాజిక న్యాయం లేదని, తమకు ఎటువంటి అధికారాలు లేవని ఆవేదన వ్యక్తం చేశారు. వైకాపాకు రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు. తన అనుచరులతో మాట్లాడి త్వరలో తెలుగుదేశం పార్టీలో చేరుతానని తెలిపారు. సమావేశంలో మోసిన్, ముజ్బర్, శివ, సుభాని, మీరా ఉన్నారు.



# పల్నాడులో మొదలైన సంకుల సమరం

(మొదటి పేజీ తరువాయి)

నాయకురాలు నాగమ్మ పేర్లతో పందె వేసుకునే పల్నాడు ప్రజలు గెలుపు, ఓటముల విషయంలో కూడా పందెం కాసు కుంటారు. పల్నాటి యుద్ధంను తలపించే విధంగా పల్నాడులో ఎన్నికలు జరుగతాయనడంలో ఏమాత్రం సందేహం లేదు. సిటింగ్ ఎంపి కృష్ణదేవరాలుకు మళ్ళీ నర్సరావుపేట సీటు ఇవ్వడానికి వైసిపి నిరాకరించిన నేపథ్యంలో కృష్ణదేవరాయలు తెలుగుదేశంలో చేరుతున్నట్లు ప్రచారం జరిగింది. ఈ క్రమంలో శ్రీకృష్ణదేవ రాయలు గురువారం రాత్రి చంద్రబాబు కలవడం, ఈనెల 22న టిడిపి చేరుతున్నట్లు ప్రకటనలు వెలువడుతున్నాయి.అదే విధంగా నర్సరావుపేట టిక్కెట్ ఆయనకే ఇచ్చినట్లుగా టిడిపి నేతలు ప్రచారం చేసుకుంటున్నారు. ఇదిలావుండగా నర్సరావుపేట పార్లమెంట్‌కు వైసిపి బీసీ అభ్యర్థిని రంగంలోకి దించాలన్న భావనతో వ్యూహాత్మకంగా మాజీ మంత్రి అనిల్ కుమర్ యాదవ్‌ను రంగంలోకి దించింది.మంచి మంచి వాగ్దాటి ఉన్న అనిల్‌ను పల్నాడు ప్రజలు బాగా రిసీవ్ చేసుకున్నారు. బడుగు వర్గాలు మా నేత అన్నంతగా వ్యవహరిస్తున్నారు. అనిల్ కుమార్ మాస్ ఫాలోయింగ్ ఉన్న నేత. వైసిపి అన్నీ కోనాలను పరిశీలించిన తర్వాతే అనిల్ కుమార్ యాదవ్‌ను రంగంలోకి తీసుకువచ్చింది. కాగా, 2024 ఎన్నికల కోసం చేసిన అనేక సర్వేల ప్రకారం పరిగణలోకి తీసుకున్న తర్వాతే బీసి అభ్యర్థిని రంగంలోకి తీసుకువచ్చింది. దీనికి తోడు నర్సరావుపేట పార్లమెంట్ చరిత్రలో ఇప్పటి వరకు బీసీ అభ్యర్థిని రంగంలోకి ఏ పార్టీ దించక పోవడంతో వైసిపి బీసీ అభ్మర్థికి కలిసి వచ్చే అంశంగా పేర్కొంటున్నారు.

**నాలుగు అంశాలపైనే సర్వే:**

ఎంపి అభ్యర్థులను రంగంలోకి తీసుకొచ్చిన నేపథ్యంలో ఏ అంశాలపై టిడిపి, వైసిపి గెలుపు ఓటములను పరిగణలోకి తీసుకుంటే ఎవరు గెలుస్తారన్న విషయంపై చర్చ జరుగుతోంది. లీడర్‌షిప్, సామాజిక అంశం, నియోజక వర్గాలు, వ్యక్తి సామాజికంను పరిగణలోకి తీసుకుంటే లీడర్ షిప్ క్వాలిటీలో లావు కృష్ణదేవరాయలుకు మొగ్గు చూపు అవకాశం ఉంది. సిటింగ్ ఎంపి కావటంతో ఎంపి లావు పనితీరు ఏమిటో ఇక్కడి ప్రజలకు తెలుసు. అలిల్ కుమార్ ఇక్కడి రావటం ఇదే ప్రధమం. ఇప్పటి వరకు పల్నాడు ప్రజలకు పరిచయంలేని వ్యక్తి కావడంలో లీడర్‌గా లావుకు అవకాశాలు ఉన్నాయి. ఇద్దరు సామాజిక వర్గాల పరంగా చూస్తే కమ్మ సామాజిక వర్గంకు చెందిన లావు కృష్ణదేవరాయలుకు వారి మద్దతు ఉకాసా రెడ్డి, సామాజిక వర్గం, వైసిపికి కంచుకోటగా ఉన్న ఎస్సీ,ఎస్టీ వర్గాల ఓట్లు పడే అవకాశం లేదు.వైసిపి అభ్యర్థి అనిల్ కుమార్ యాదవ్ బీసీ సామాజిక వర్గంలో అందులో కూడా యాదవ కమ్యూనిటీ ఇక్కడ యాదవ కమ్యూనిటీ సుమారు 1.50 లక్షల ఓట్లు ఉన్నట్లు తెలుస్తోంది. వీటిలో సుమారు 80 శాతం ఓట్లు అనిల్‌కు పడే అవకాశం ఉంది. దీంతో లావు కంటే అనిల్ కే 50 వేల ఓట్లు అధికంగా ఉండే అవకాశం ఉంది. ఇదే కాకుండా తొలిసారిగా బీసీ సామాజికవర్గంకు ఎంపి టిక్కెట్ ఇచ్చిన నేపథ్యంలో ఆయనకే ఎక్కువగా బీసీ ఓటర్లు మొగ్గు చూపే అవకాశం ఉంది. మూడవ అంశాన్ని పరిశీలిస్తే ఎమ్మెల్యేల సీట్ల విషయంలో ఏడు నియోజకవర్గాలు ఉన్నాయి. ప్రస్తుతం అన్నీ నియోజకవర్గఆలు వైసిపి ఖాతాలోనే ఉన్నాయి. ప్రస్తు రాజకీయ పరిస్థితుల నేపథ్యంలో ఇద్దరికీ సమాన విజయావకాశాలు ఇచ్చినా , బీసీ సామాజిక ఓట్లు వైసిపికే అధికంగా పడతాయన్న భావనలో సుమారు 50 వేల మెజార్టీకీ అవకాశం ఉందని వైసిపి గణాంకాలు రచిస్తోంది.ఇక వ్యక్తిగతంగా లావుకు మంచి నేతగా గుర్తింపు ఉంది క్లీన్ లీడర్‌గా అన్నీ పార్టీల వారు అభిమానిస్తారనడంలో ఏమాత్రం సందేహం లేదు. అనిల్ విషయానికి వస్తే ఈ ప్రాంతానికి అనిల్ కుమార్ క్తొ నేత. అయితే ఆయన పార్టీ కోసం ఏమైనా చేస్తారు. కార్యకర్తల కోసం ఎంత దూరమైనా ప్రయానిస్తాడన్న పేరు ఉంది. మాస్ లీడర్‌గా అనిల్ కుమార్ యాదవ్‌కు గుర్తింపు ఉంది. ఏదీ ఏమైనా నర్సరావుపేట యుద్ధం క్లాస్, మాస్ మధ్య జరుగుతోంది.

## నామ్ ఎక్స్ ప్రెస్ ఆధ్వర్యంలో స్కాలర్షిప్పుల అందజేత



పిడుగురాళ్ల టౌన్, మేజర్‌న్యూస్

క్యూబ్ రూట్స్ ఫౌండేషన్, నార్కెట్పల్లి-అద్దంకి-మేదర్మెట్ల (నామ్) ఎక్స్ప్రెస్వే లిమిటెడ్ వారు సంయుక్తంగా పట్టణంలోని పల్నాడు ఒయాసిస్ ఫంక్షన్ హాల్ నందు స్కాలర్షిప్ పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించియున్నారు. కమ్యూనిటీ డెవలప్మెంట్ కార్యక్రమంలో భాగంగా 31 ప్రభుత్వ పాఠశాలలకు చెందిన 53 మంది ప్రతిభావంతులైన విద్యార్థులకు, పై చదువుల కోసం ఒక్కొక్కరికి రూ .10,000 చొప్పున స్కాలర్షిప్పులను అందజేశారు.సిఐ ఆంజనేయులు హాజరై ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.అలాగే క్యూబ్ రూట్స్ ఫౌండేషన్ మరియు నార్కెట్పల్లి-అద్దంకి-మేదర్మెట్ల (నామ్) ఎక్స్ప్రెస్వే లిమిటెడ్ వారు కమ్యూనిటీ డెవలప్మెంట్ కార్యక్రమాలు ఇక ముందు కూడా కొనసాగించాలన్నారు.ఈ యొక్క ఆర్థిక సహాయం విద్యార్థులకు పై చదువుల కోసం కొంత మేరకు ఉపయోగపడుతుంది.అలాగేప్రముఖుల నుండి స్కాలర్ షిప్ చెక్కును అందుకుంటూ విద్యార్థులు ఉప్పొంగిపోయారు. ఈ వేడుకలో రబ్బానీ సబ్ ఇన్స్పెక్టర్,శ్రీ శ్రీనివాసరావు,టీం లీడర్ (ఐఈ),అనూజ్ మైత్రి (సీనియర్ వైస్ ప్రెసిడెంట్ %ఢ% ఎస్ఐ హెడ్,క్యూబ్ హైవేస్) తదితరులు మాట్లాడుతూ క్యూబ్ రూట్స్ ఫౌండేషన్ నార్కెట్ పల్లి-అద్దంకి-మేదర్మెట్ల (నామ్) ఎక్స్ ప్రెస్ లిమిటెడ్ వారు సంయుక్తంగా 2019 నుండి ఇప్పటివరకు 353 స్కాలర్ షిప్ లను పంపిణీ చేయడంతో పాటుగా,స్థానిక యువత కొరకు 3 ఉచిత కంప్యూటర్ సెంటర్లను , రోడ్డు భద్రత గురించి వాహనాలు నడుపుతూ పాటించినవలసిన నియమాల గురించి స్పష్టంగా వివరించారు.యువత ఎక్కువగా మొబైల్ ఫోన్స్ వాడడం వలన కలిగే నష్టాలతో పాటు చెడు దారి పడుతుందని తెలియజేశారు.వాహనాలు నడుపుతున్నపుడు తీసుకోవలసిన జాగ్రత్తల గురించి,ఆడపిల్లలు తీసుకోవలసిన భద్రతల గురించి, ముఖ్యంగా ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు వారియొక్క పిల్లలకు అవగాహన కలిగించాలని తెలియజేసారు. ప్రభుత్వ ఆసుపత్రులకు మెడికల్ కిట్లు, శానిటైజర్లు, మాస్కులు,గ్లౌజులు, ఫేస్ షీల్డ్, పీపీఈ కిట్లను అందజేయడం జరిగిందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా సిఐ పివి ఆంజనేయులు, ఎస్సై రబ్బానీ, శ్రీ అనూజ్ మైత్రి, నర్సింగ్,టి ప్రసాద్, ముఖేష్,రాము, ప్రవీణ్,నాగార్జున, చిరంజీవి,సత్యనారా యణ,ప్రధానోపాధ్యాయులు, విద్యార్థుల కుటుంబ సభ్యులు, నామ్ సిబ్బంది, స్థానిక ప్రజాప్రతినిధులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రొఫైలింగ్ క్యాంపు నిర్వహణ



చిలకలూరిపేట, మేజర్‌న్యూస్

నమస్తే కార్యక్రమములో భాగముగా మునిసిపల్ కార్యాలయము నందు మునిసిపల్ కమీషనర్ సి. హెచ్ గోవిందారావు ఆధ్వర్యములో సివరేజ్ డ్రైనేజెస్ మరియు డి స్లడ్జింగ్ ఆపరేషన్ మీషన్ ద్వారా సెప్టిక్ ట్యాంకులు క్లీనింగ్ నందు పనిచేయు స్త్రీ మరియు పురుషులకు ప్రొఫైలింగ్ క్యాంపు నిర్వహించడము జరిగినది ఈ కార్యక్రమములో హాజరు అయిన వారికీ నమస్తే యాప్ నందు రిజిస్టర్ చేయడము జరిగినది ఈ సందర్భముగా మునిసిపల్ కమీషనర్ మాట్లాడుతూ ఎవరు అయితే సివరేజ్ డ్రైనేజెస్ మరియు డి స్లడ్జింగ్ ఆపరేషన్ మీషన్ ద్వారా సెప్టిక్ ట్యాంకులు క్లీనింగ్ నందు పనిచేయు స్త్రీ మరియు పురుషులు తప్పనిసరిగా నమస్తే యాప్ నందు రిజిస్టర్ చేయించుకోవడమువలన ప్రమాదవశాత్తు మరణము సంభవించిన యెడల సుమారుగా రూ.30లక్షల వరకు భీమ వర్తిస్తుంది అని అదే విధముగా వారికీ అవసరమైన పి పి ఈ కిట్స్ ప్రభుత్వం వారు అందించడమేకాకుండా ఇతర సదుపాయాలు ప్రబుత్వం కల్పించడము జరుగుచున్నది కావున ఈ అవకాశాని అందరు సివరేజ్ డ్రైనేజెస్ మరియు డి స్లడ్జింగ్ ఆపరేషన్ మీషన్ ద్వారా సెప్టిక్ ట్యాంకులు క్లీనింగ్ నందు పనిచేయు స్త్రీ మరియు పురుషులు ఉపయోగించుకొనవలసినదిగా తెలియజేశారు ఈ కార్యక్రమములో కమీషనరతో పాటు శానిటరి ఇన్స్పెక్టర్స్ షేక్.ఇస్మాయిల్, ఎ.శ్రీనివాసరావు మరియు వార్డు శానిటరి సెక్రటరిలు పాల్గున్నారు.

## ప్రత్తిపాటి ఫౌండేషన్ ఆధ్వర్యంలో అన్న క్యాంటీన్

చిలకలూరిపేట, మేజర్‌న్యూస్

చిలకలూరిపేటలో ప్రత్తిపాటి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్న క్యాంటీన్ సేవలు నిర్విరామంగా కొనసాగుతున్నాయి. తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు జవాజి బుచ్చిబాబు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్న క్యాంటీన్ ద్వారా పేదలకు నాణ్యమైన, రుచికరమైన భోజనాలు సరఫరా చేస్తున్నారు అన్నారు. శుక్రవారం కల్యాణి సెంటర్‌లో ఏర్పాటు చేసిన అన్న క్యాంటీన్ ద్వారా 638 మందికి భోజన సదుపాయం కల్పించారు. అన్న క్యాంటీన్ వద్ద తెదేపా నాయకులు, కార్యకర్తలు స్వచ్ఛందంగా సేవలు అందిస్తున్నారు అని తెలిపారు. శుక్రవారం అన్న క్యాంటీన్ వద్ద షేక్ కరీమ్,తూబాడు సుభాని,షేక్,టైలర్ ఖాజావలి తూబాడు గ్రామం నుండి తూబాడు మాబుసుభాని సయ్యద్ ఖాజావలి, షేక్ యాసిన్, షేక్ తాహీర్, పఠాన్ మస్తాన్వలి, ఆర్ఎంపి రఫీ తిరుమలశెట్టి శ్రీనివాసరావు, , తదితరులు సేవలు అందించారు.

# రాజధాని ఫైల్స్ సినిమాతో జగన్మోహన్ రెడ్డి వెన్నులో ఒణుకు



పిడుగురాళ్ల టౌన్, మేజర్‌న్యూస్

రాజధాని ఫైల్స్ సినిమాతో జగన్మోహన్ రెడ్డి వెన్నులో ఒణుకు పుడుతోంది. ఒక్క సినిమాను చూసి ముఖ్యమంత్రి బయపడడం ఇదే తొలిసారి. రైతుల బతుకు చిత్రం పై తీసిన సినిమాను అడ్డుకునే నీచ స్థితికి జగన్మోహన్ ప్రభుత్వం దిగజారిందని మాజీ ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు ఒక ప్రకటనలో తెలిపారు. ఇంకా ఆయన మాటల్లో సామాజిక బాధ్యతతో సినిమా తీస్తే జగన్ రెడ్డికి వచ్చిన నష్టం ఏంటి? ఈ సినిమా ద్వారా ప్రజల్లో మరింత వ్యతిరేకత వస్తుందనే భయంతో వైసీపీ కోర్టుకు వెళ్లింది. 34 వేల మంది రైతుల త్యాగాలకు వాస్తరూపంగా నిలిచింది రాజధాని ఫైల్స్ సినిమా. వేలాదిమంది అమరావతి రైతుల ఉసురు పోసుకున్నాడు జగన్మోహన్ రెడ్డి. రాష్ట్రం కోసం, ప్రజల కోసం తీసిన సినిమాను ఆ రాష్ట్ర సిఎం అడ్డుకోవడం దారుణం. 5 కోట్ల ఆంధ్రుల కలల రాజధానిని ఛిద్రం చేశాడు తుగ్లక్ సీఎం జగన్. మూడు రాజధానుల పేరుతో ఆంధ్రులను మోసం చేసిన మూరు?డు జగన్. ప్రాంతాల పేరుతో ప్రజలను విడగొట్టి, రాజకీయ లబ్ది పొందాలని చూశాడు జగన్మోహన్ రెడ్డి .అసెంబ్లీ సాక్షిగా అమరావతికి మద్దతు తెలిపిన జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చాక మూడు రాజధానుల పేరుతో మాట మార్చాడు. మడమ తిప్పని నేత ఆంధ్రుల రాజధాని అమరావతిపై యూటర్న్ ఎందుకు తీసుకున్నాడో చెప్పాలి. జగన్ రెడ్డికి ఓటమి భయం పట్టుకుంది కాబట్టే ఇలాంటి విపరీత బుద్ధులు పుట్టాయి అన్నారు.తెలుగుదేశం పార్టీకి వస్తున్న మైలేజ్ ను చూసి ఓర్వలేక సైకో చేష్టాలు చేస్తున్నారు. రాజధాని నిర్మించడం వైసీపీకి రాదు.... నిర్మించిన అనుభవం కూడా లేదు. చంద్రబాబు నాయుడు మహోపవేతంలా ప్రారంభించిన అమరావతిని కావాలనే అడ్డుకున్నారు. నిన్నటి దాక మూడు రాజధానుల పాట పాడిన వైసీపీ నేడు హైదరాబాద్ ఉమ్మడి రాజధాని అని అంటుంది. పక్క రాష్ట్రాల దగ్గర రాజధాని కావాలి అని అడుక్కునే స్థాయికి ఏపీని దిగజార్చింది సైకో టీం మూడు రాజధానుల పేరుతో ఏపీని నిలుపు దోపిడి చేసింది జగన్ అండ్ కో... ఈ ఐదేళ్లలో దోచుకోవడం, దాచుకోవడం తప్ప జగన్మోహన్ రెడ్డి చేసింది ఏమీ లేదు. రాజధాని లేని రాష్ట్రంగా ఏపీని నిలబెట్టిన ఘనత జగన్మోహన్ రెడ్డిది.

# రాష్ట్రంలో విచ్చలవిడి ఇసుక దోపిడీ: పెంటేల బాలాజీ



చిలకలూరిపేట, మేజర్‌న్యూస్

రాష్ట్రంలో ఇసుక, మైనింగ్ దోపిడి యద్దేచ్ఛగా కొనసాగుతుందని, అధికారం పార్టీ నేతలే మాఫియాగా మారి అడ్డుకున్న వారిపై దాడులు చేస్తున్నారని జనసేన పార్టీ సెంట్రల్ ఆంధ్ర కో -కన్వీనర్ పెంటేల బాలాజీ ఆరోపించారు. గురువారం తన కార్యాలయం లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. అక్రమ ఇసుక దందా విషయంపై ఫోటోలు తీస్తున్న అమరావతి విలేకరి తేలప్రోలు పరమేశ్వరరావుపై దాడి చేయడాన్ని ఆయన ఖండించారు. . ఇది దుర్మార్గ చర్య అన్నారు. జనసేన పార్టీ వారికి అండగా నిలబడుతుందన్నారు. రాష్ట్రంలో ఇసుక అక్రమ తవ్వకాలు నిజమేనని కేంద్ర ప్రభుత్వం హైకోర్టుకు తెలిపటం... అధికార పార్టీ నేతల ఇసుక అక్రమ వ్యవహారం బట్టబయలు చేసిందన్నారు. ఇసుక దోపిడి గురించి జనసేన పార్టీ ఎప్పటి నుంచో పోరాటం చేస్తుందన్నారు. అడ్డుకున్న వారిని ఇలా భయభ్రాంతులకు గురి చేసి కేసులు పెడుతున్నారని, ఆరాచక మూకలు భౌతిక దాడులకు పాల్పడుతున్నారని మండిపడ్డారు. . వైఎస్సార్ సీపీ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి సామాన్యులకు ఇసుక రేట్లు అందని అంత ఎత్తుకు పెరిగాయని, సరైన విధానం లేకపోవడంతో అధికారంలో ఉన్న నాయకుడు ఇసుకాబకాసులుగా మారారని విమర్శించారు. ముఖ్యమంత్రికి చిత్తశుద్ధి ఉంటే రాష్ట్రంలో సామాన్యులకు ఇసుక ఎందుకు అందడం లేదో, ఇతర రాష్ట్రాలకు ఇసుక ఎందుకు తరలిపోతోందో సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. పేదలకు లారీ ఇసుక అందించలేని ప్రభుత్వం.. తమ నాయ కుల జేబులు నింపేందుకు జిల్లాలు, నియోజ కవ ర్గాల వారీగా వాటాలు పంచేసిందని ఆరోపిం చారు. జనసేన నాయకులు, కార్యకర్తలు వున్నారు.

# పట్టణంలో ఆటో పార్కింగ్ ఎక్కడ ?



పిడుగురాళ్ల రూరల్, మేజర్‌న్యూస్

పట్టణంలోని కొందరు ఆటోడ్రైవర్లు అస్తవ్యస్తంగా రాష్ డ్రైవింగ్ చేస్తూ ప్రజలకు తీవ్ర ఇబ్బందులు గురిచేస్తున్నారు.అతివేగంగా డ్రైవ్ చేస్తూ వాహనాల ముందుకు అకస్మాత్తుగా రావడం,వెంట్రుకవాసిలో వాహనాల పక్కన నుండి వెళ్లడంతో ద్విచక్ర వాహన దారులు,పాదాచారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.దీనివలన చిన్నచిన్న ప్రమాదాలు జరిగిన సంఘటనలు కూడా ఉన్నాయి.గతంలో పోలీసులు ఆటో పాయింట్ల ద్వారా ప్రయాణీకులకు సర్వీస్ అందిస్తున్న ఆటో డ్రైవర్లను సమావేశపరిచి అవగాహన కార్యక్రమం నిర్వహించి,వారికి కేటాయించిన ప్రదేశాలలో ఆటోలు నిలుపుదల చేసేవిధంగా ఏర్పాట్లు చేశారు.ఇప్పుడు అవేమీ పాటించకుండా ఎక్కడ పడితే అక్కడ ఆటోలు నిలుపుదల చేస్తున్నారు.ముఖ్యంగా చెరువుకట్ట బజారు,మాయ బజారు, గంగమ్మ గుడి,జానపాడుకు వెళ్లే బస్టాండ్ వద్ద ఆటోలు ఎక్కడ పడితే అక్కడ అడ్డంగా నిలుపుదల చేసి ఉంచుతున్నారు. ఆ ప్రధాన రహదారుల్లోకి వెళ్లేందుకు కూడా ద్విచక్ర వాహన దారులు,పాదచారులు సైతం వెళ్లేందుకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. దీనివలన ట్రాఫిక్ కు కూడా అంతరాయం కలుగుతుంది.ఆటోకొంచెం దారికి అడ్డంగా ఉందని చెప్తే, గొడవలు పెట్టుకునే పరిస్థితులు తలెత్తుతున్నాయి.కొన్ని ఆటో పాయింట్లలో అయితే ఆటోలలోనే విచ్చలవిడిగా మద్యం తాగుతున్నారు. ఆటో నడుపుతూ మొబైల్ ఫోనులో మాట్లాడడం సహజమైపోయింది.ఆటో పాయింట్లు,బస్ స్టాపుల వద్ద ఆటోలు రాంగ్ పార్కింగ్ చేసి ,ప్రధాన రహదారి నుండి వీధుల్లోకి వెళ్లే దారిలో అడ్డంగా పార్కింగ్ చేసి ఉంచుతుండడంతో వీధుల్లోకి వెళ్ళేవారికి,వీధుల్లో నుండి ప్రధాన రహదారిపైకి వచ్చేవారు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.లౌడ్ స్పీకర్లు, భారీ శబ్దాలతో ఉండే డెక్ లు సర్వసాధారణం అయ్యాయి.పరిమితికి మించి ఆటోలలో వ్యవసాయ కూలీలను ఎక్కించడం మామూలై పోయింది.ప్రజలు కూడా ఆటోలలో పరిమితికి మించి ప్రయత్నించవద్దని ఏదైనా ప్రమాదం జరిగితే ప్రాణాలు తిరిగి రావు కానీ ప్రజలు కూడా ఆటోలో ప్రయాణించేటప్పుడు ఆలోచించాల్సిన అవసరం ఉంది. ఇప్పటికైనా సంబంధించిన అధికారులు స్పందించి ఆటోడ్రైవర్లను సమావేశపరచి ,కౌన్సెలింగ్ లు ఇచ్చి వారికి ఆటోల నిలుపుదలకు రోడ్డు మార్జీనులో పాయింట్లు ఏర్పాటు చేసి,అక్కడ ఉన్న రహదారుల్లోకి వెళ్లే వారికి ఇబ్బందులు లేకుండా చూడాలని, నిలుపుదల వద్ద పరిమితికి మించి ఆటోలు నిలుపుదల లేకుండా చూడాల్సిన అవసరం ఎంతైనా ఉందని ప్రజలు కోరుతున్నారు.

# పారిశ్రామిక సమ్మెను జయప్రదం చేయాలని కోరుతూ ర్యాలీ



పిడుగురాళ్ల టౌన్, మేజర్‌న్యూస్

పారిశ్రామిక సమ్మెను జయప్రదం చేయాలని, కోరుతూ పిడుగురాళ్ల పట్టణంలో తాసిల్దార్ కార్యాలయం నుండి హైలాండ్ సెంటర్ వరకు భారీ ర్యాలీ , ప్రదర్శన రైతులు, కార్మికులు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా పల్నాడు జిల్లా రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఏపూరి గోపాలరావు మాట్లాడుతూ నరేంద్ర మోడీ ప్రభుత్వం అధికారానికి రాకముందు తాను అధికారంలోకి వస్తే వ్యవసాయాన్ని పండగ చేస్తానని, నిరుద్యోగ సమస్య పారదోలి ,సంవత్సరానికి రెండు కోట్ల మందికి ఉద్యోగాలు ఇస్తానని నమ్మబలకి ,నేడు రైతులను, కార్మికులను నట్టేటన ముంచాడని ఆయన విమర్శించారు. దీనిలో భాగంగానే రైతులకు నష్టం చేసే మూడు నల్ల చట్టాలను, బ్రిటిష్ కాలం నుంచి పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను రద్దుచేసి,లేబర్ కోడ్ తీసుకొచ్చారని దీనివలన రైతాంగం కార్మికులు రోడ్డున పడ్డారని కార్పొరేటర్లకు దోచి పెట్టే విధానాలను ఆలంబిస్తూ ప్రభుత్వ రంగ సంస్థలన్నీ అమ్మేస్తున్నారని, ప్రజలపై భారాలు మోపుతున్నారని ఆయన విమర్శించారు . దీంతోపాటు మతోన్మాదాన్ని రెచ్చగొట్టీ మైనార్టీ మతస్థులపై నిర్బంధకాండ కొనసాగిస్తున్నారని, కులాల పేరుతో, మతాల పేరుతో ఈ దేశాన్ని చీల్చి ఎన్నికల్లో లబ్ధి పొందాలని నరేంద్ర మోడీ ప్రభుత్వం ప్రయత్నం చేస్తుందని, దీన్ని రైతులు ,కార్మికులు ప్రజానీకం అందరు ఏకమై నరేంద్ర మోడీ విధానాలను సపోర్ట్ చేసే టీడీపీ, జనసేన, వైఎస్ఆర్ పార్టీలను రాబోయే ఎన్నికల్లో ఓడిస్తే తప్ప ప్రజలకు మంచి రోజులు రావని ఆయన ఎద్దేవ చేశారు. రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డి రాజధాని విషయంలో ప్రతిపక్షంలో ఉన్నప్పుడు అమరావతి రాజధానిని అంగీకరించి, అధికారంలోకి వచ్చిన తర్వాత మూడు రాజధానుల పేరుతో కాలయాపన చేసి నేడు హైదరాబాద్ ఉమ్మడి రాజధానిగా ఉండాలని మాట్లాడటం అవకాశవాద రాజకీయాలకు నిదర్శనం అని ఆయన విమర్శించారు. సిపిఐ సీనియర్ నాయకులు ఎస్కే హసన్ మాట్లాడుతూ తిరుపతి వెంకన్న సాక్షిగా ఆంధ్రప్రదేశ్ కు అమరావతి రాజధానిగా శంకుస్థాపన చేసి మట్టి, నీళ్ళు ఇచ్చి చేతులు తెలుపుకున్నారని, రాజధాని లేని రాష్ట్రంగా చేశారని, ఏపీకి ప్రత్యేక హోదా ఇవ్వాలని లేని పక్షంలో ఉద్యమాన్ని ఉద్ధృతం చేస్తామని ఆయన ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రైతు , కార్మిక సంఘ నాయకులు టి శ్రీనివాసరావు, బి వెంకటేశ్వర్లు, సంపత్ వెంకటకృష్ణ , తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు క్యూబ్ రూట్ ఫౌండేషన్ ఉపకార వేతనాలు పంపిణీ







పిడుగురాళ్ల, మేజర్‌న్యూస్

విద్యార్థులకు క్యూబ్ రూట్ ఫౌండేషన్ ఉపకార వేతనాలు పంపిణీ చేసింది. పిడుగురాళ్ల పట్టణంలోని జనపాడు రోడ్ లో గల పల్నాడు ఓయాసిస్ లో జరిగిన కార్యక్రమంలో వివిధ ప్రభుత్వ పాటశాల ఊత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు రూ. 10వేలు ఉపకార వేతనాలను అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సంస్థ వైస్ ప్రెసిడెంట్ అనుజ్ మైత్రేయిను స్థానిక నామ్ అధికారులు దుస్సాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా అనుజ్ మైత్రేయి మాట్లాడుతూ క్యూబ్ రూట్ ఫౌండేషన్ దేశంలో పలు రాష్ట్రాలలో సుమారు 28కి పైగా రోడ్డు నిర్మాణ పనులు చేపట్టడం జరిగిందన్నారు. వ్యాపార రంగంలో దినదినాభివృద్ధి చెందడంతో పాటు సమాజ సేవ చేయాలనే తలంపుతో క్యూబ్ రూట్ ఫౌండేషన్ ను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. దీనిలో భాగంగా తమ సంస్థ అధ్వర్యంలో విద్యా, వైద్య, పేదలకు సేవాకార్యక్రమాలు చేస్తున్నామన్నారు. అలాగే క్యూబ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో గత 5 సంవత్సరాలుగా పల్నాడు ప్రాంతంలో నీ పలు ప్రభుత్వ పాఠశాలలు, ఆసుపత్రుల్లో అవసరమైన వస్తువులను అందించడం జరుగుతుందన్నారు.

అలాగే ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకునే విద్యార్థులలో వుత్తమ ప్రతిభ కనబర్చిన వారిని తమ సంస్థ ప్రోత్సహిత్సుందన్నారు. అలాగే రోడ్డు భద్రతా ప్రమాణాలకు తమ సంస్థ మొదటి ప్రాధాన్యతని స్తుందన్నారు.

## ప్రతి ఒక్కరూ రోడ్డు భత్రతా ప్రమాణాలను పాటించాలి: సిఐ

ప్రతి ఒక్కరూ రోడ్డు భత్రతా ప్రమాణాలను పాటించాల న్నారు. అనంతరం ముఖ్య అతిథిగా హాజరైన పట్టణ సీఐ మాట్లాడుతూ క్యూబ్ ఫౌండేషన్ పేద విద్యార్థులకు ఉపవార వేతనాలు అందజేయడం సంతోషకరమన్నారు. అలాగే విద్యార్థులు సామాజిక స్పృహ కలిగి ఉండాలన్నారు. చెడు వ్యసనాలకు బానిసలై తమ జీవితాలను పాడు చేసుకోవద్దని ఎతో పలికారు. ప్రస్తుతం విద్యార్థులు అసాంఘిక కార్యక్రమాలకు ఆకర్షితులై అనేక తప్పులు చేస్తున్నారన్నారు. వీటిలో ముఖ్యంగా ఆడపిల్లల విషయంలో జరుగుతున్న నేరాలే తార్కాణం అన్నారు. అలగే మైనర్లు రోడ్లపై ద్విచక్ర వాహనాలను నడపడం, ప్రమాదాలకు గురికావడం జరుగుతుందన్నారు. ఇటువంటి తప్పులు జరగకుండా తల్లిదండ్రులు ప్రత్యేక దృష్టి సారించాల్సిన అవసరం ఉందన్నారు. అనంతరం వివిధ పాఠశాలల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ముఖ్య అతిధుల చేతులు మీదుగా పుకార వేతనాలు, మెమొంటోను అందజేశారు.

ఈ కార్యక్రమంలో డిప్యూటీ ప్రాజెక్ట్ హెడ్ సీ హెచ్.నరసింహారావు, సీనియర్ మేనేజర్ మెయింటెనెన్స్ కే.ముకేష్, మేనేజర్ టీ.ప్రసాద్, టీ.శ్రీనివాస రావు, ప్రవీణ్ కృష్ణ, టీ. చిరంజీవి, వి. నాగార్జున తో పాటు నామ్ సంస్థ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# వైకాపా హత్యా రాజకీయాలు మానుకోవాలి: ప్రత్తిపాటి



చిలకలూరిపేట మేజర్‌న్యూస్

అధికార వైకాపా హత్యారాజకీయాలకు తక్షణం అడ్డుకట్ట పడాలన్నారు మాజీమంత్రి, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ప్రత్తిపాటి పుల్లారావు. మరీ ముఖ్యంగా పల్నాడు జిల్లాలో విపక్షాలకి చెందిన నాయకులు, కార్యకర్తల్ని వెంటాడి, దాడులు, హత్యలు చేస్తున్న రక్తచరిత్రకు వైకాపా వెంటనే ఫుల్‌స్టాప్ పెట్టాలన్నారు ప్రత్తిపాటి. గురువారం రాత్రి దుర్గిలో తెలుగుదేశం పార్టీ కార్యకర్తలపై వైకాపా నాయకుల దాడి అత్యంత హేయమైన చర్యగా ఆయన ఓ ప్రకటనలో ఖండించారు. ఎన్నికలు సమీపి స్తున్న వేళ ప్రతిపక్షాల్లో భయోత్పాతం సృష్టించడమే లక్ష్యంగా ఇలాంటి చర్యలకు పాల్పడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో శాంతిభద్రతలకు ప్రాధాన్యతనిచ్చి పల్నాడును ప్రశాంత ప్రాంతంగా తీర్చిదిద్దితే వైకాపా గడిచిన అయిదేళ్లలో తన స్వార్థ రాజకీయాల కోసం మళ్లీ కక్షలు, కార్పణ్యాలు రేపి ఇక్కడి వాతావరణాన్ని కలుషితం చేస్తోందన్నారు. అయితే వారికి కొమ్ము కాసే అధికారులంతా మరో 2 నెలల్లో ప్రభుత్వం మారితే తమ పరిస్థితేంటి మళ్లొక్కసారి ఆలోచించుకోవాలని హితవు పలికారు. ముఖ్యంగా పోలీసులు వైకాపా పెద్దలు చెప్పినట్టల్లా ఆడడం కాకుండా స్థానిక ప్రజల ధన,మాన,ప్రాణాలను కాపాడే విషయంలో పనిచేయాలని సూచించారు.

# యూత్ కాంగ్రెస్ నాయకులపై దాడి చేయడం హేయమైన చర్య:కాంగ్రెస్ నాయకుల విమర్శ



సత్తెనపల్లి ప్రతినిధి, మేజర్‌న్యూస్

రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు వై ఎస్ షర్మిల రెడ్డి పిలుపుమేరకు, వైసీపీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా రాష్ట్రవ్యాప్తంగా యూత్ కాంగ్రెస్ ఎన్ ఎస్ యు ఐ ఆధ్వర్యంలో రాష్ట్ర మంత్రులు అందరినీ కలిసి వారికి, వినతి పత్రం రూపంలో సమర్పించాలని నిశ్చయించారు. అందులో భాగంగానే అంబటి రాంబాబుకి వినతిపత్రం సమర్పించాలని వెళుతుండగా, వైసిపి గుండాలు ఎన్ఎస్‌యుఐ జిల్లా అధ్యక్షులు గంటా గోపిపై పోలీసులు విచక్షణ రహితంగా కొట్టి గాయపరిచారని నాయకులు ఆవేదన వెలిబుచ్చారు. శుక్రవారం పట్టణ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ యూత్ కాంగ్రెస్ నాయకులు పై విచక్షణారహితంగా దాడి చేయడం హేయమైన చర్యగా వారు అభివర్ణించారు. పోలీసులు కూడా మంత్రి అనుచరులకు వత్తాసు పలుకుతూ నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించారని వారు ఆరోపించారు. గంటా గోపికి దెబ్బలు తగలడం వల్ల పోలీసులు, ఆయనను సత్తెనపల్లి ప్రభుత్వ వైద్యశాలలో చేర్పించారు. పోలీస్ స్టేషన్లో నిర్భందించిన యూత్ కాంగ్రెస్ నాయకులను పరామర్శించడానికి రాష్ట్ర పిసిసి ఉపాధ్యక్షులు కొరివి వినయ్ కుమార్, పల్నాడు జిల్లా అధ్యక్షులు అలెగ్జాండర్ సుధాకర్, పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున సత్తెనపల్లి పోలీస్‌స్టేషన్‌కు, ప్రభుత్వ వైద్యశాలను సందర్శించి, ఘంటా గోపిని పరామర్శించి, విలేకరుల సమావేశంలో మాట్లాడారు. మంత్రి అంబటి రాంబాబు యూత్ కాంగ్రెస్ నాయకులకు వెంటనే క్షమాపణ చెప్పాలని వారు డిమాండ్ చేశారు. ఇదే విధానాన్ని వైసీపీ ప్రభుత్వం అవలంబించేటట్లయితే రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో నిరుద్యోగులే తగు గుణపాఠం చెబుతారని వారు హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో పలనాడు జిల్లా అధ్యక్షులు గర్నెపూడి అలెగ్జాండర్ సుధాకర్, నియోజకవర్గ ఇన్చార్జి చుక్కా చంద్రపాల్, యూత్‌కాంగ్రెస్ ఉపాధ్యక్షులు పవన్ తేజ, పల్నాడు జిల్లా ఎన్ఎస్‌యుఐ ప్రెసిడెంట్ నాగూర్, సత్తెనపల్లి పట్టణ అధ్యక్షులు దాసరి జ్ఞాన్ రాజ్ పాల్, పల్నాడు జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి తుమ్మలగుంట రామకృష్ణ, జట్టి శేఖర్, ఆరిఫ్ పాల్గొన్నారు.

# రేపు ప్రత్తిపాటి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం : ప్రత్తిపాటి

చిలకలూరిపేట మేజర్‌న్యూస్

చిలకలూరిపేట పట్టణంలోని ప్రత్తిపాటి గార్డెన్స్‌లో ఈ నెల 18న ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు ప్రత్తిపాటి ఫౌండేషన్ ఆధ్వర్యంలో 35వ ఉచిత మెగా వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు మాజీమంత్రి, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు. విజయవాడ సెంటినీ ఆస్పత్రి సౌజన్యంతో ఈవైద్యశిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు ఆయన వెల్లడించారు. శుక్రవారం చిలకలూరిపేటలోని నివాసం వద్ద తెలుగుదేశం పార్టీ నాయకులతో కలిసి వైద్య శిబిరానికి సంబంధించిన పోస్టర్లను ప్రత్తిపాటి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ మెగా వైద్య ఆరోగ్య శిబిరంలో గుండె, థైరాయిడ్, కిడ్నీలు, జీర్ణాశయ సంబంధిత జబ్బులకు ఉచితంగా వైద్య పరీక్షలు చేసి మందులు పంపిణీ చేస్తామని చెప్పారు.

# కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ప్రారంభం



వినుకొండ మేజర్‌న్యూస్:

పట్టణంలోనీ నరసరావుపేట రోడ్డు అరుణ థియేటర్ ఎదురు ఏబీఎం కాంప్లెక్స్ నందు కాంగ్రెస్ పార్టీ కార్యాలయాన్ని వినుకొండ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బోయపాటి. రామాంజనేయులు ఆధ్వర్యంలో పల్నాడు కాంగ్రెస్‌పార్టీ జిల్లా అధ్యక్షులు జి.అలెగ్జాండర్ ప్రారంభించారు అనంతరం నిర్వహించిన సభలో బోయపాటి రామాంజనేయులు అలెగ్జాండర్ మాట్లాడుతూ ప్రస్తుత ఆంధ్ర రాష్ట్రం భారతదేశానికి ప్రత్యయంగా కాంగ్రెస్ పార్టీ మాత్రమే నని కాంగ్రెస్ పార్టీ లేని రాష్ట్రం దేశం ఏవిధంగా వెనకబడి పోతుందో ప్రతి ఒక్కరు గమనించాలని ఇప్పుడున్న తరుణంలో కాంగ్రెస్ పార్టీ నాకేం చేసింది అనుకోకుండా నేను కాంగ్రెస్ పార్టీకి ఏం చేశాను అనే విధంగా ప్రతి కార్యకర్త ఆలోచించి భావితరాలకు కాంగ్రెస్‌పార్టీ విశిష్టత తెలియజేయాలని తెలియజేశారు కార్యక్రమంలో పలనాడు జిల్లా సేవాదళ్ పచ్చి గొల్ల సుధాకర్ సీనియర్ నాయకులు రెడ్డి, బోయిన ప్రసన్న కుమార్ పిడుగువిజయ్, కందుల దేవా, గంటేనపాటీ సుధాకర్, అడపాల శ్రీనివాసరావు, గుద్దేటి హరిలు పాల్గొన్నారు.

# పెన్షనర్లకు రావాల్సిన బకాయిలను ప్రభుత్వం విడుదల చేయాలి



మాచర్ల టౌన్, మేజర్‌న్యూస్:

పెన్షనర్లకు, ఉద్యోగ, ఉపాధ్యాయులకు రావాల్సిన అన్ని రకాల బకాయిలని ప్రభుత్వం వెంటనే విడుదల చేసి, నూతన పిఆర్సిని వెంటనే మంజూరుచేయాలని పెన్షనర్స్ అసోసియేషన్ మాచర్లశాఖ అధ్యక్షులు నంద నరసింహయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా పట్టణంలోని పెన్షనర్స్ అసోసియేషన్ భవనం నందు జరిగిన నిరసన ప్రదర్శనలో మాట్లాడుతూ ఏపీ జెఏసి, జేఏసీ అమరావతి ఇచ్చిన పిలుపు మేరకు పెన్షనర్లు అందరూ ఉద్యమంలో భాగస్వాములు కావాలని ఈ సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా జాయింట్ సెక్రెటరీ గాదే రామకృష్ణారావు, ప్రధాన కార్యదర్శి డి ఎస్ నాగేశ్వరరావు, ట్రెజరర్ గాలిబ్, హరినాథ్, గోవింద చారి, గౌస్ మొహిద్దిన్ మస్తాన్ రావు, వెంకటేశ్వర్లు, సీతారామయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా రథసప్తమి వేడుకలు



వినుకొండ మేజర్‌న్యూస్:

పట్టణంలోని శ్రీనివాస నగర్‌లో వేంచేసి ఉన్న శ్రీ వేంకటేశ్వరస్వామి దేవస్థానం శుక్రవారం రథసప్తమి సందర్భంగా ఉదయం నుండి మహిళల భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని స్వామివారికి అభిషేకాలు సహస్రనామచ్చన అనంతరము స్వామి వారి మాడవీధుల్లో గరుడ ఆల్వా వాహనంపై ఊరేగింపు కార్యక్రమం అంగరంగ వైభవంగా జరిగినది. మహిళా భక్తులు మడ వీధులలో కోలాటాలు భజనలతో ఊరేగింపులో పాల్గొన్నారు. కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు శ్రావణ్‌కుమార్ ఆలయ అధ్యక్షులు రెడ్డి బంగారయ్య సెక్రెటరీ అచ్యుత కృష్ణ సుబ్బారావు ట్రెజరర్ కాళ్ళ రామకోటేశ్వర ఆలయ కార్యవర్గసభ్యులు కొత్తమాస పెద్దరాములు కాకుమాను రామకోటేశ్వరరావు అన్న వీరబ్రహ్మం చేతిరా లపుల్లారావు, ఏల్చూరి నారాయణ రావు, గరే రూపేష్ సలిశెట్టి లక్ష్మీనారాయణలు పాల్గొని తీర్థ ప్రసాదాలు అందజేశారు.

## అయోధ్య స్వామి ఆశ్రమంలో రథసప్తమి వేడుకలు



పెదకూరపాడు, మేజర్‌న్యూస్

పెదకూరపాడు మండలం 75త్యాల్లురులో శ్రీశ్రీ అయోధ్య స్వామి ఆశ్రమంలో రథసప్తమి వేడుకలు శుక్రవారం ఘనంగా జరిగాయి. ఉదయం కాకడ హారతి,,పంచామృత అభిషేకము,,ప్రత్యేక పూజ అలంకరణ జరిగాయి. అయోధ్య స్వామివారు తపస్సుకు కూర్చున్నరోజును విశేషంగా జరుపుతారు. పురుషోత్తం పట్నం భక్తసమాజం వారిచే 108 సార్లు సిద్ధ మంగళ స్తోత్ర పారాయణ చేసారు. చిక్కుడు కాయలతో ఏక చక్రరథం చేసి సూర్య భగవానునికి షోడశోపచార పూజ,ఆదిత్యహృదయం పారాయణ చేసి చిక్కుడు ఆకుల్లో పొంగలి నివేదన చేసారు. కార్యక్రమంలో తాటి రామకృష్ణ,కోటేశ్వరమ్మ,, స్వతంత్ర భారతి పర్యవేక్షించారు.

## ఉచిత మెగా వైద్య శిబిరం : ప్రత్తిపాటి



చిలకలూరిపేట, మేజర్‌న్యూస్

చిలకలూరిపేట పట్టణంలోని ప్రత్తిపాటి గార్డెన్స్‌లో ఈ నెల 18న ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు ప్రత్తిపాటి ఫౌండేషన్ ఆధ్వర్యంలో 35వ ఉచిత మెగా వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు మాజీమంత్రి, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు. విజయవాడ సెంటినీ ఆస్పత్రి సౌజన్యంతో ఈ వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు ఆయన వెల్లడించారు. శుక్రవారం చిలకలూరిపేటలోని నివాసం వద్ద తెలుగుదేశం పార్టీ నాయకులతో కలిసి వైద్య శిబిరానికి సంబంధించిన పోస్టర్లను ప్రత్తిపాటి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ మెగా వైద్య ఆరోగ్య శిబిరంలో గుండె, థైరాయిడ్, కిడ్నీలు, జీర్ణాశయ సంబంధిత జబ్బులకు ఉచితంగా వైద్య పరీక్షలు చేసి మందులు పంపిణీ చేస్తామని చెప్పారు. వైద్య బృందాలతో అప్పటికప్పుడే వైద్య పరీక్షలు నిర్వహించి రిపోర్టులు అందజేసేలా ఏర్పాట్లు చేశామన్నారు ప్రత్తిపాటి. పేదలు, అనారోగ్య సమస్యలున్న వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. వైద్య శిబిరం ద్వారా ఎంపికైన వారికి ఉచితంగా శస్త్ర చికిత్సలు చేయిస్తామని చెప్పారు. చిలకలూరిపేట పట్టణంతో పాటు పరిసర గ్రామాల ప్రజలు అధిక సంఖ్యలో ఈ శిబిరానికి హాజరుకావాలని ఆయన కోరారు.

## విలేకరిలపై దాడి కి నిరసన



చిలకలూరిపేట, మేజర్ న్యూస్

ఈనాడు విలేకరి పరమేశ్వర రావు పై అమరావతిలో ఇసుక మాఫియా చేసిన దాడిని ఖండిస్తూ చిలకలూరిపేట ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం జరిగింది. పట్టణంలోనే తహసిల్దార్ కార్యాలయం ఎదుట అంబేద్కర్, బాబు జగజ్జీవన్ రావ్, విగ్రహానికి వినతిపత్రం అందజేసారు. విగ్రహాల వద్ద తమ నిరసన తెలియజేసారు. ఈ సందర్భంగా ఏపీయుడబ్ల్యూజె ఎగ్జిక్యూటివ్ సభ్యులు ప్రెస్ క్లబ్ అధ్యక్షులు అడపా అశోక్ కుమార్ మాట్లాడుతూ విలేఖరి పరమేశ్వర రావు పై దాడి చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్టు తెలిపారు. దాష్టికాలకు పాల్పడుతున వీరిపై కేసు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఇలాంటి దాడులు పునరావ్రతం కాకుండా ప్రభుత్వం బాధ్యత వహించాలని కోరారు. సాంబదితులను గుర్తించి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. అనంతరం తాసిల్దార్ కార్యాలయంలో సూపర్నెంట్ మస్తాన్ వలీ కి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ ఉపాధ్యక్షులు కొచ్చర్ల చందు, కోశాధికారి సాతులూరి కోటేశ్వరరావు, జాయింట్ సెక్రెటరీ సుందర్ బాబు, సీనియర్ పాత్రికేయులు పిట్టల శ్రీనివాసరావు, కమిటీ సభ్యులు కొమ్ము ముజేస్, పెనుమల మనోహర్, పెద్ది పాగ ప్రవీణ్, కొండెపాటి రమేష్, బండారు పెద్ద వీరయ్య, రావిపాటి రాజా,కొనికి సాంబశివరావు, తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ, ఎస్టీ, బీసీ, కాపు, మైనార్టీలు తెలుగుదేశం వైపే



సత్తెనపల్లి ప్రతినిధి, మేజర్‌న్యూస్

ఎస్సీ, ఎస్టీ, బీసీ, కాపు, మైనార్టీలు తెలుగుదేశం పార్టీ వైపు ఉన్నారని పార్టీ నేతలు స్పష్టం చేశారు. శుక్రవారం వారు పట్టణంలోని కన్నా లక్ష్మీనారాయణ ప్రజా వేదికలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. రాబోయే శాసనసభ ఎన్నికల్లో సత్తనపల్లి నియోజకవర్గం నుండి కన్నా లక్ష్మీనారాయణ, రాష్ట్రంలో టిడిపి విజయ దుందుభి మోగించడం ఖాయం అని వారన్నారు. ఎస్సీ కార్పొరేషన్ నిర్వీర్యం చేసి ఎస్సీ నిధులను దుర్వినియోగం చేసిన ఘనత వైయస్ జగన్మోహన్ రెడ్డి దేనని, రాష్ట్రంలో కులానికి ఒక కార్పొరేషన్ పెట్టి కార్పొరేషన్ ఏర్పాటు చేయకుండా కనీసం కూర్చోవడానికి కుర్చీలు లేకుండా చైర్మన్ల ను ఏర్పాటు చేసి ఎస్సీ ఎస్టీ ,బీసీ ,కాపు, మైనార్టీ లకు బడ్జెట్లో ఏర్పాటు చేసిన నిధులను జమచేయకుండా తమ సొంత ప్రయోజనం కోసం వాడుకొని ,బడుగు బలహీన వర్గాలను వారి సంక్షేమాన్ని మరిచి వారి ఉద్యోగ నియమకాలను జరుపుకుండా వారి సంక్షేమాన్ని గాలికి వదిలేసిన ఘనత జగన్మోహన్ రెడ్డి దేనన్నారు. ఏ మొహం పెట్టుకొని రాబోయే సాధారణ ఎన్నికల్లో ఓటు అడగడానికి వస్తారని వారు ప్రశ్నించారు. పల్నాడు జిల్లా టిడిపి పార్టీ ఉపాధ్యక్షులు స్థానిక సీనియర్ న్యాయవాది బత్తుల ఆదినారాయణ, ఎస్సీ సెల్ సత్తెనపల్లి నియోజకవర్గ అధ్యక్షులు, బొక్క సంగీతరావు, రాష్ట్ర బీసీ సెల్ ఉపాధ్యక్షులు బత్తుల వెంకటస్వామి లు మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో అంబటి రాంబాబు కు ఘోర పరాభవం తప్పదని హెచ్చరించారు.

**యువ కొత్త ఓటర్లు చంద్రబాబుకే మద్దతు :** శుక్రవారం సత్తెనపల్లి పట్టణంలోని కన్నా లక్ష్మీనారాయణ క్యాంపు కార్యాలయంలో "మై ఫస్ట్ ఓట్ ఫర్ సీబీఎన్" అనే కార్యక్రమం నిర్వహిం చారు. కార్యక్రమంలో భాగంగా కాలేజీలకు, గ్రామాలకు వెళ్తే యువ ఓటర్లు చంద్రబాబుని ముఖ్యమంత్రిగా గెలిపించుకోవడానికి సిద్ధంగా ఉన్నారనే విషయం స్పష్టమవుతుంది. జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చి యువతను మోసం చేశాడు. అధికారంలోకి రాగానే రెండు లక్షల 30 వేల ఉద్యోగాలు ఇవ్వకపోగా ప్రతి సంవత్సరం జాబ్ క్యాలెండర్ అని మోసం చేశాడు. రాష్ట్రంలో యువత ఉద్యోగాలు లేక గంజాయి, మద్యానికి బానిసలై పెడత్రోవలో జీవితాలను నాశనం చేసుకుంటున్నారు. యువత జీవితాలు బాగుపడాలి అంటే చంద్రబాబు మళ్ళీ ముఖ్యమంత్రి అయితే రానున్న ఐదు సంవత్సరాలలో 20 లక్షల ఉద్యోగాలు, ఉద్యోగం వచ్చేవరకు నెలకు మూడు వేల రూపాయల నిరుద్యోగ భృతి కల్పిస్తారు. కావున రానున్న సాధారణ ఎన్నికల్లో పార్టీ విజయానికి ప్రతి ఒక్కరూ పాటుపడాలని నియోజ కవర్గ తెలుగు యువత అధ్యక్షులు రాఘవ యాదవ్ అన్నారు. ఈ కార్యక్రమంలో మై ఫస్ట్ ఓట్ ఫర్ సిబిఎన్ వారియర్స్ అన్నా సుమన్ బాబు పాల్గొన్నారు.

## కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలకు సిపిఐ నిరసన ప్రదర్శన



పెదకూరపాడు, మేజర్‌న్యూస్

కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక, రైతాంగ, ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా దేశవ్యాపిత గ్రామీణ, పారిశ్రామిక బంద్ లో భాగంగా సిపిఐ నియోజకవర్గ సమితి ఆధ్వర్యంలో పెదకూరపాడు లో నిరసన ప్రదర్శన నిర్వహిస్తూ బంద్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సిపిఐ పెదకూరపాడు నియోజకవర్గ ఏఐటీయూసీ గౌరవ అధ్యక్షులు మునగోటి శ్రీనివాసరావు పల్నాడు జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు గంటా గోపి ముఖ్యఅతిగా పాల్గొని ప్రసంగిస్తూ కార్మికులు, రైతులు, ప్రజలు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వలన అనేక ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. దేశంలో ప్రమాదకరమైన రాజకీయ పార్టీ రాజ్యాన్ని ఏలుతుందని, మత ఉన్మాదం, కార్పోరేటికరణ, గుజరాత్ పెట్టుబడిదారులకు దేశ ఆర్థిక వ్యవస్థను కట్టబెట్టే దుర్మార్గం తప్ప ప్రధాని నరేంద్ర మోడీ గత పది సంవత్సరాలలో సాధించింది ఏమీ లేదని ఎద్దేవా చేశారు. రాష్ట్రానికి రాజధాని లేకుండా చేసి, విభజన హామీలు అమలు చేయకుండా, ప్రత్యేక హెూదా, విశాఖ రైల్వే జోన్, ఉత్తరాంధ్రకు, రాయలసీమకు ప్రత్యేక ప్యాకేజీ ఇవ్వకుండా, పోలవరం ప్రాజెక్టుకు నిధులు ఇవ్వకుండా కేంద్ర ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని అధోగతి పాలు చేస్తుందని ఆవేదన చెందారు. 2024 వచ్చే ఎన్నికల్లో బిజెపి ప్రభుత్వాన్ని ఇంటికి సాగనంపడానికి కార్మికులు, ప్రజలు, రైతులు, అన్ని రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాలు అందరూ ఏకం కావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రత్నబాబు కే శ్రీనివాసరావు సుభాని ఏం ఉదయ్ శంకర్ పాల్గొన్నారు.

## మాదిపాడు నుండి పులిచింతల డ్యాం వరకు రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు : ఎమ్మెల్యే శంకర్రావు



పెదకూరపాడు, మేజర్‌న్యూస్

అచ్చంపేట మండలం మాదిపాడు ప్రాంత ప్రజలు ఎంతో కాలంగా ఎదురుచూస్తున్న మాదిపాడు నుండి పులిచింతల డ్యామ్ వరకు తారు రోడ్డు నిర్మాణం కొరకు 3 కోట్ల50 లక్షల రూపాయల NREGS నిధులను ఈరోజు ప్రభుత్వం మంజూరు చేస్తూ ఉత్తర్వులు ఇవ్వటం హర్ష దాయకం అని పెద్దకూరపాడు శాసనసభ్యులు నంబూరు శంకర్రావు పేర్కొన్నారు. ఈ రోడ్డు వేయడం వలన మాదిపాడు నుండి తండాలకు వెళ్ళటకు మరియు డ్యామ్ మీదుగా ప్రయాణం చేసే ప్రతి ఒక్కరికి ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని ఆ ప్రాంత ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ రోడ్డు మంజూరు చేయించడం పట్ల ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ని , ఎమ్మెల్యే నంబూరు శంకరరావు ని ఆ ప్రాంత ప్రజలు వేనోళ్ళ కొనియాడుతున్నారు. NREGS నిధులు కావున టెండర్లతో పని ఉండదు కావున ఏజెన్సీని నియమించి ఒకటి రెండు రోజుల్లోనే పని ప్రారంభం జరుగుతుందని ఎమ్మెల్యే నంబూరు శంకర రావు తెలిపారు.

## పెదకూరపాడు టికెట్ తెలుగుదేశం పార్టీ నాయకులు కొమ్మలపాటి శ్రీధరికే ఇవ్వాలి

**- గుంటూరులో తెలుగు తమ్ముళ్లు ఆత్మీయ సమావేశం**



పెదకూరపాడు, మేజర్‌న్యూస్

పెదకూరపాడులో నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు టికెట్ కొమ్మలపాటి శ్రీధరికే ఇవ్వాలని డిమాండ్ చేస్తూ ఈరోజు అమరావతి రోడ్డులోని స్వగృహ ఫంక్షన్ హాల్లో తెలుగుదేశం పార్టీ పెదకూరపాడు నియోజకవర్గ కార్యకర్తల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో కొమ్మలపాటి శ్రీధర్కే టికెట్ ఇవ్వాలి మేమంతా ఆయన వెంటనే ఉన్నాము అనే సంకేతాలను అధిష్టానానికి తెలియజేసేందుకు సుమారు1000 మంది ముఖ్యమైన కార్యకర్తలతో ఈ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కొమ్మలపాటి శ్రీధర్ మొదట నుండి పెదకూరపాడు నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ అభివృద్ధి కొరకు పాటుపడ్డారని రెండు పర్యాయాలు ఎమ్మెల్యేగా చేసి నియోజకవర్గ అభివృద్ధికి ఎనలేని కృషి చేశారని, 2019లో ఓటమిపాలైన నియోజకవర్గాన్ని అంటిపెట్టుకొని ప్రజలకు అందుబాటులో ఉంటూ తెలుగుదేశం పార్టీ కార్యకర్తలకు అండగా ఉన్నారని ఇలాంటి స్థానికుడైన వ్యక్తికి టిక్కెట్టు అధిష్టానం కేటాయించటమే న్యాయమన్నారు. శ్రీధర్ కు టికెట్ ఇస్తే అత్యధిక భారీ మెజార్టీతో గెలిపించుకొని వస్తామని ప్రతిజ్ఞ చేశారు. అనంతరం భవిష్యత్ కార్యాచరణ పై చర్చించునున్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ తెదేపా ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా ఎమ్మెల్యే సతీమణి వసంతకుమారి జన్మదిన వేడుకలు



పెదకూరపాడు, మేజర్‌న్యూస్

పెదకూరపాడు శాసనసభ్యులు నంబూరు శంకరరావు సతీమణి వసంత కుమారి పుట్టినరోజు సందర్భంగా గుంటూరులోని ఎమ్మెల్యే నివాసంలో కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేసిన పెదకూరపాడు నియోజకవర్గ నాయకులు మరియు ఎమ్మెల్యే వ్యక్తిగత సిబ్బంది.

# కేంద్రం పంటలకు గిట్టుబాటు ధరలను చట్టం చేయాలి

### సిపిఐ పల్నాడు జిల్లా కార్యదర్శి మారుతి వరప్రసాద్



వినుకొండ మేజర్‌న్యూస్:
రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధరల చట్టం చేయాలని, కార్మికులు దశాబ్దాలుగా పోరాడి సాధించు కున్న కార్మిక చట్టాలను అమలు జరపాలని, అడ్డు అదుపు లేకుండా పెరిగిన నిత్యవసర సరుకులు ధరలు పెట్రోల్ డీజిల్ గ్యాస్ ధరలను వెంటనే తగ్గించాలని సిపిఐ పల్నాడు జిల్లా కార్యదర్శి మారుతి వరప్రసాద్, ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం పల్నాడు జిల్లా కార్యదర్శి వులవలపూడి రాము సిఐటియు జిల్లా అధ్యక్షులు కే హనుమంత రెడ్డిలు కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జాతీయ రైతు కార్మిక సంఘాల దేశవ్యాప్త గ్రామీణ బంధు పారిశ్రామిక సమ్మె పిలుపు కార్యక్రమంలో భాగంగా శుక్రవారం నాడు పట్టణంలోని శివయ్య స్తూపం సెంటర్లో మానవహారం కార్యక్రమం నిర్వహించారు కార్యక్రమానికి ఏఐటియుసి వినుకొండ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి బూదాల శ్రీనివాసరావు అధ్యక్షత వహించగా వక్తలు మాట్లాడుతూ అధికారంలోకి రాకముందు 2014 ఎన్నికల సందర్భంగా నరేంద్ర మోడీ దేశంలోనూ మన రాష్ట్రంలోనూ జరిగిన బహిరంగ సభలలో ప్రజలకు వాగ్దానాలు ఇస్తూ తాము అధికారంలోకి వస్తే ధరలన్నీ తగ్గిస్తామని, సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని, రైతులు పండించిన పంటలకు రెట్టింపు గిట్టుబాటు ధరలు కల్పిస్తామని, స్వామినాథన్ కమిటీ సిఫారసులు అమలు చేస్తామని కార్మికులకు న్యాయపరంగా చట్టాల అమలు చేస్తామని, ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక హొదా 10 సంవత్సరాలు ఇస్తామని, విశాఖకు రైల్వే జోన్ కడప స్టీల్ ఫ్యాక్టరీ వెనుకబడిన జిల్లాలకు ప్రత్యేక నిధులు కేటాయిస్తామని విభజన హామీలన్నీ అమలు చేస్తామని, అమరావతిని ఢిల్లీని తలదన్నే రాజధానిగా నిర్మిస్తామని పోలవరం ప్రాజెక్టును కేంద్రమే నిర్మిస్తుందని ఇలా అనేక వాగ్దానాలు చేసి అటు దేశ ప్రజలను ఇటు ఆంధ్ర రాష్ట్ర ప్రజలను నట్టేట ముంచారని నరేంద్ర మోడీ అధికారంలోకి వచ్చింది మొదలుకొని దేశంలో పెట్రోల్ డీజిల్ గ్యాస్ సామాన్యుడు వాడుకునే నిత్యావసర సరుకులు వస్తువుల ధరలు విపరీతంగా పెంచేశారన్నారు. రైతులకు రుణాలు మాఫీ చేయమంటే చేయకుండా లక్షల కోట్ల ఆస్తులు కలిగి ఉన్న అంబానీ ఆదాని లాంటి వాళ్లకు గత తొమ్మిది సంవత్సరాల పాలనలో 15 లక్షల కోట్ల రూపాయల పన్నుల రాయితీలు ఈ నరేంద్ర మోడీ ప్రభుత్వం కల్పించిందని, రైతులు కౌలు రైతులు వ్యవసాయ కార్మికులు 1 లక్ష 50,000 వేల మంది ఆత్మహత్యల పాలయ్యారని, కార్మిక చట్టాలు కాలరాస్తూ నాలుగు లేబర్ కోడ్లు తెచ్చి కార్మికులకు అన్యాయం చేసిందని, అనేక రంగాలలో పనిచేస్తున్న ముఠా కార్మికులు ఆటో కార్మికులకు చట్టబద్రతకు బోర్డును ఏర్పాటు చేయాలని, గ్రామీణ స్వచ్ఛభారత్ కార్మికులకు కనీస వేతనం ఇవ్వాలని, కనీస వేతనం 26,000 ఇవ్వాలని, ఆహార భద్రత చట్టాన్ని పటిష్టపరచాలని, ఉపాధి హామీని రెండు వందల రోజులకు పెంచి రోజుకు రూ.600లు ఇవ్వాలని, విశాఖ ఉక్కు ఫ్యాక్టరీ ప్రైవేటీకరణ నిలుపు చేయాలని, పోలవరం ప్రాజెక్టుకు నిధులు కేటాయించి పూర్తిచేయాలని నిర్వాసితులకు వెంటనే పరిహారం పూర్తిగా ఇవ్వాలని, సమగ్ర పంటల బీమా పథకాన్ని అమలు జరపాలని, స్వామినాథన్ కమిటీ సిఫార్సులు అమలు జరిపి రైతు పండించిన పంటకు సిటుం 50% గిట్టుబాటు ధరలు కల్పించాలని, రైతుల రుణమాఫీ చేయాలని, సాగు చేస్తున్న కౌలు రైతులకు బీమా సౌకర్యం కల్పించాలని, అటవీ హక్కుల చట్టాన్ని పటిష్టంగా అమలు జరపాలని, కృష్ణా జలాలలో పంపిణీ రాష్ట్ర హక్కులను కాపాడాలని వారు డిమాండ్ చేశారు, కేంద్రం రైతులకు వ్రాతపూర్వకంగా ఇచ్చిన హామీలు అమలు చేయమని శాంతియుత పోరాటం చేస్తుంటే వారిపై బోర్డర్ సైన్యంతో దాడులు జరిపిస్తోందని ఈ నేపథ్యంలో దేశవ్యాప్తంగా రైతు సంఘాలు కార్మిక సంఘాలు ఈ రోజున గ్రామీణ బంధు పారిశ్రామిక సమ్మెను నిర్వహించి కేంద్ర ప్రభుత్వానికి నిరసన తెలుపాలని ఇచ్చిన పిలుపులో భాగంగా ఈ నిరసన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని వారన్నారు ఇంకా ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు సంద్రపాటి సైదా, పటాన్ లాల్ ఖాన్, బూదాల సాగర్ బాబు, పిన్నబోయిన బోయిన వెంకటేశ్వర్లు, వూట్ల రామారావు,ఆర్. వందనం, ఏ. పవన్ కుమార్, శశి కుమార్, షేక్ కిషోర్, సిపిఎం నాయకులు బొంకూరి వెంకటేశ్వర్లు, ముని వెంకటేశ్వర్లు, రంజాన్ బి, నాసర్ బి, ఏఐసిసి టి యు నాయకులు గండూరి ఫిరోజ్, బాలాజీ, ఎమ్మార్పీఎస్ నాయకులు ప్రసన్న కుమార్, మాల మహానాడు నాయకులు కీర్తి పాటి వెంకటేశ్వర్లు తదితర యువజన విద్యార్థి మహిళా సంఘాల కార్యకర్తలు గ్రామీణ స్వచ్ఛభారత్ కార్మికులు వందలాదిమంది పాల్గొన్నారు.

## ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగేందుకు చర్యలు చేపడతాం: డి.ఎస్.పి



వినుకొండ మేజర్‌న్యూస్:
సమస్యాత్మక గ్రామాలను గుర్తించి రానున్న ఎన్నికలలో ఎటువంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా చూసేందుకు అన్ని చర్యలు చేపడుతున్నామని నరసరావుపేట డిఎస్పి వి ఎస్ ఎన్ వర్మ అన్నారు. సహజ తనికెళ్లలో భాగంగా వినుకొండ పట్టణ మరియు రూరల్ పోలీస్ స్టేషన్లను సందర్శించిన ఆయన అనంతరం విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి పలు వివరాలను వెల్లడించారు. రానున్న ఎన్నికలలో రౌడీషీటర్లపై కఠినంగా వ్యవహరిస్తున్నట్లు తెలిపిన ఆయన ట్రాఫిక్ మద్యం సమస్యలను పరిష్కార దిశగా అడుగులు వేస్తూ ప్రతి ఒక్క ప్రాంతాలలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి ప్రమాదాలను నివారించడం తెలిపారు. ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగేందుకు అన్ని చర్యలు చేపడుతున్నామని అవాంఛనీయ సంఘటనలకు పాల్పడే వారిపై తగు చర్యలు ఉంటాయని సూచించారు.

## సోషల్ మీడియా పోస్ట్‌పై కేసు నమోదు

పిడుగురాళ్ల రూరల్ మేజర్‌న్యూస్
పట్టణానికి చెందిన చెడపంగు అరుణ 15.02.24వ తేదీ రాత్రి 9.00 గంటలకు పట్టణ పోలీసు స్టేషనుకు వచ్చి తనను పాత గణేషుణి పాడు గ్రామానికి చెందిన మేకల సురేష్ అనే అతను ఆమెను కులం పేరుతో దూషిస్తూ అవమానకరంగా మాట్లాడుతూ బెదిరిస్తున్నట్లు పిర్యాదు ఇవ్వడం జరిగింది. దీనికి కారణం ఆమె వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా విభాగంలో కో కన్వీనర్‌గా పనిచేస్తున్నట్లు, సురేష్ గత కొన్ని రోజులనుండి ఎమ్మెల్యే కాసు మహేష్ రెడ్డిని కించపరుస్తూ ఫేస్ బుక్ లో కామెంట్లు పెట్టుచూ ఉండటంతో ఈమె, ఈమేతో పాటు పనిచేసే వాళ్లు ఆ కామెంట్లను ఖండిస్తూ సోషల్ మీడియాలో అనగా ఫేస్ బుక్ లో కొన్ని తిరిగి కామెంట్స్ పెట్టడం వలన, అది మనసులో పెట్టుకుని నిన్న సాయంత్రం నాలుగు గంటల సమయంలో ఆమె వద్దకు వెళ్లి దౌర్జన్యం చేసి,కులం పేరుతో తిట్టి బెదిరించినట్లు, అవమానపరిచినట్లు ఇచ్చిన రిపోర్టును బట్టి పోలీసులు కేసుగా నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.

## ఎన్నికల ఏర్పాట్లపై సమీక్ష



నరసరావుపేట మేజర్‌న్యూస్
ఎన్నికల ఏర్పాట్లపై ఎన్నికల ప్రధాన అధికారి కార్యాలయం నుండి శుక్రవారం రాష్ట్ర చీఫ్ ఎలక్టోరల్ ఆఫీసర్ మరియు రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్ కుమార్ మీనా లు సంయుక్తంగా జిల్లా కలెక్టర్లు మరియు డిఈఓలు, ఎస్పీలతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. పల్నాడు జిల్లా నుంచి జిల్లా ఎస్పీ రవిశంకర్‌రెడ్డి, జాయింట్ కలెక్టర్ శ్యాం ప్రసాద్, డిఆర్ఓ వినాయకంలు జిల్లా కలెక్టర్ కార్యాలయం నుంచి పాల్గొన్నారు.

ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో పులిచింతల ప్రాజెక్టు స్పెషల్ కలెక్టర్లు శ్రీదేవి, శ్రీరాములు, ఆర్డీఓలు నరసరావుపేట, కలెక్టరేట్ కోఆర్డినేషన్ సెక్షన్ సూపరింటెండెంట్, సీనియర్ అసిస్టెంట్, ఎన్నికల డిటిలు, తదితరులు పాల్గొన్నారు.

## జేఈఈ మెయిన్స్ 2024 ఫలితాలలో గీతమ్స్ పూర్వ విద్యార్థుల ప్రతిభ



వినుకొండ మేజర్‌న్యూస్:
ఆల్ ఇండియా స్థాయిలో విడుదలైన జేఈఈ 2024 మెయిన్స్ ఫలితాలలో గీతమ్స్ పూర్వ విద్యార్థులు విజయ కేతనం ఎగురవేశారని గీతమ్స్ విద్యాసంస్థల కర స్పాండెంట్ మాలపాటి కోటిరెడ్డి తెలియజేశారు. గీతమ్స్ పూర్వ విద్యార్థులు జేఈఈ మెయిన్స్‌లో మెరిట్ సాధించిన శావల్యాపురం మండలం కనుమర్లపూడి గ్రామంలోని వ్యవసాయ కుటుంబానికి చెందిన శ్రీనివాసరావు సునీత దంపతుల కుమారుడు బి.విక్రాంత్ 99.89% సాధించటం సంతోషంగా ఉందన్నారు. ఎల్.కే.జి.నుండి 10వతరగతి వరకు గీతమ్స్ హైస్కూల్లో విద్యను అభ్యసించి నాటి 10వ తరగతి ఫలితాలలో 591 మార్కులు సాధించి నియోజకవర్గంలోనే మొదటి స్థానాన్ని కైవసం చేసుకోవడం జరిగిందన్నారు.అదేవిధంగా పి.మౌనిశ్రీలత 98.17% యూ. మణికంఠ 97.05% శాతం మరియు మరో 8 మంది విద్యార్థులు 90% పైబడి పర్సెంటైల్ సాధించినందుకుగాను వారిని,వారి తల్లిదండ్రులను అభినందించారు. ఈ సందర్భంగా మాలపాటి కోటిరెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గం లోనే మా గీతమ్స్ పూర్వ విద్యార్థులు అత్యధిక మార్కులు సాధించి విజయకేతనం ఎగుర వేశారని అందుకు నిదర్శనమే మా ఈ అద్భుత ఫలితాలని అన్నారు.

## నేడు ఏపీ ఎన్జీవోల ర్యాలీ ధర్నా

పిడుగురాళ్ల, మేజర్‌న్యూస్
ఏపీ ఎన్జీవోల ఆధ్వర్యంలో శనివారం నిరసన ర్యాలీ, ధర్నా చేపట్టనున్నట్లు సంఘ నాయకులు తెలిపారు. ప్రభుత్వ ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ వారు నిరసన ర్యాలీ, ధర్నా చేపట్టనున్నట్లు తెలిపారు. పిడుగురాళ్ల పట్ట ణంలోని ఎన్జీవో హోం నుండి ర్యాలీ నిర్వహించడం జరుగుతుందని, అనంతరం తాసిల్దార్ కార్యాలయం వద్ద తమ నిరసనన తెలియజేయడం జరుగుతుందన్నారు.

# స్వామినాథన్ కమిటీ సిఫార్సులను అమలు చేయాలి: అఖిలపక్ష నాయకులు

మాచర్ల, మేజర్‌న్యూస్:
స్వామినాథన్ కమిటీ సిఫార్సులను కేంద్ర ప్రభుత్వం వెంటనే అమలు చేసి రైతాంగానికి మేలు చేయాలని అఖిలపక్ష నాయకులు డిమాండ్ చేశారు. అఖిలపక్షాల మాచర్ల ఆధ్వర్యంలో దేశ వ్యాప్త సమ్మెలో భాగంగా శుక్రవారం మాచర్ల పట్టణంలో వామపక్షాలు, కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించి బస్టాండ్ చౌరస్తాలో రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ మోది ప్రభుత్వం అత్యంత దారుణమైన విధానాలను అవలంబిస్తుందన్నారు. ఒక్క కార్పోరేట్ వర్గం తప్ప అన్ని వర్గాలు దోపిడికి గురవుతున్నట్లు వివరించారు. అదాని, అంబాని సేవలలో మోది ప్రభుత్వం తరిస్తూ ప్రజలపై భారల మీద భారాలు వేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. స్వామినాథన్ కు భారతరత్న ఇస్తే సరిపోదని, స్వామినాథన్ కమిటీ చేసిన సిపార్సులను అమలు చేయాలన్నారు. ఢిల్లీలో రైతులు రైతు సమస్యల పరిష్కారం కోసం పోరాడుతుంటే తీవ్రవాదుల కంటే వారిపై అరాచాకాలకు పాల్పడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అన్నం పెట్టే



రైతాంగంపై ఇంతటి అమానుషమైన చర్యలు అవసరం లేదన్నారు. రైతాంగానికి ఇచ్చిన హామీలను అమలు చేయని మోదిని, మోదిని సమర్ధించే వారిని రానున్న ఎన్నికలలో అన్ని వర్గాల వారు ఓడించాలని సూచించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జీ డాక్టరు యరమల రామచంద్రారెడ్డి. సిపిఎం పల్నాడు జిల్లా నాయకులు అంజనేయులునాయక్, స్థానిక నాయకులు బండ్ల మహేష్, సిపిఐ ఏరియా, పట్టణ కార్యదర్శులు మేకపోతుల శ్రీనివాసరెడ్డి, బాబురావు, సిటియు నాయకులు అబ్రహం లింకన్ తదితరులు పాల్గొన్నారు.

# అన్నదానం

వినుకొండ మేజర్‌న్యూస్:
పట్టణంలోని విశ్రాంత ఉద్యోగుల సేవా సంఘం వారి ఆధ్వర్యంలో శుక్రవారం వారి భవన ఆవరణలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పుట్టం రాజు నారాయణ రావు వారి ధర్మపత్ని బేబీ సరోజినీ వారి తండ్రి కీ.శే. చింతలపూడి రాధాకృష్ణమూర్తి జ్ఞాపకార్థం వారి సహకారంతో ఈ అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా భువనగిరి సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ విశ్రాంత ఉద్యోగుల సేవా సంఘం గత 10 సంవత్సరాల నుండి నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాలను తెలియజేశారు. ఈ కార్యక్రమాలకు సహకరిస్తున్నటువంటి సంఘ సభ్యులందరికీ



కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సంఘ సభ్యులు పి నారాయణ రావు శ్రీమతి బేబీ సరోజినీ, జి నాగేంద్రుడు శ్రీమతి సామ్రాజ్యలక్ష్మి, సుబ్బయ్య, శర్మ బి.పి.ఎస్ సుందరరావు, వి.హనుమంతరావు, దీక్షితులు, సిహెచ్ రఘు, ఎస్ మల్లికార్జున శాస్త్రి, ఆది రాములు, ఎంవి.శర్మ, రాఘవయ్య, పి.రాము, కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

# రాజధాని ఫైల్స్ సినిమాతో జగన్‌రెడ్డి వెన్నులో వణుకు

మాజీ మంత్రి కన్నా లక్ష్మీనారాయణ విమర్శ



సత్తెనపల్లి ప్రతినిధి, మేజర్‌న్యూస్: రాజధాని ఫైల్స్ సినిమాతో జగన్ రెడ్డి వెన్నులో వణుకు పుడుతుందని సత్తెనపల్లి నియోజకవర్గ టిడిపి ఇంచార్జ్, మాజీ మంత్రి కన్నా లక్ష్మీనారాయణ విమర్శించారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ ఒక్క సినిమాను చూసి ముఖ్యమంత్రి బయపడడం ఇదే తొలిసారి అన్నారు. రైతుల బతుకు చిత్రం పై తీసిన సినిమాను అడ్డుకునే నీచ స్థితికి జగన్ ప్రభుత్వం దిగజారింది.సామాజిక బాధ్యతతో సినిమా తీస్తే జగన్ రెడ్డికి వచ్చిన నష్టం ఏంటి...!? అని ఆయన ప్రశ్నించారు. ఈ సినిమా ద్వారా ప్రజల్లో మరింత వ్యతిరేకత వస్తుందనే భయంతో వైసీపీ కోర్టుకు వెళ్లింది. 34వేల మంది రైతుల త్యాగాలకు వాస్త రూపంగా నిలిచింది రాజధాని ఫైల్స్...వేల మంది రైతుల త్యాగాలను బూడిదలో పోసిన పన్నీరును చేశాడు ఈ సైకో సీఎం. అమరావతి రైతుల ఉసురు పోసుకున్నాడు జగన్ రెడ్డి. రాష్ట్రం కోసం, ప్రజల కోసం తీసిన సినిమాను సిఎం అడ్డుకోవడం దారుణం. 5 కోట్ల ఆంధ్రుల కలల రాజధానిని ఛిద్రం చేసిన తుగ్లక్ సీఎం జగన్. మూడు రాజధానుల పేరుతో ఆంధ్రులను మోసం చేసిన మూర్ఖుడు జగన్. ప్రాంతాల పేరుతో ప్రజలను విడగొట్టి, రాజకీయ లబ్ది పొందాలని చూశాడని "కన్నా" విమర్శించారు. అసెంబ్లీ సాక్షిగా అమరావతికి మద్దతు తెలిపిన జగన్ రెడ్డి అధికారంలోకి వచ్చాక మూడు రాజధానుల పేరుతో మాట మార్చాడు. మడమ తిప్పని నేత ఆంధ్రుల రాజధాని అమరావతిపై యూటర్న్ ఎందుకు తీసుకున్నాడో చెప్పా లన్నారు. జగన్ రెడ్డికి ఓటమి భయం పట్టుకుంది. కాబట్టే ఇలాంటి విపరీత బుద్ధులు పుట్టాయి. తెలుగుదేశం పార్టీకి వస్తున్న మైలేజ్ ను చూసి ఓర్వలేక సైకో చేష్టాలు చేస్తున్నారు.రాజధాని నిర్మించడం వైసీపీకి రాదు. నిర్మించిన అనుభవం కూడా లేదు. చంద్రబాబు నాయుడు మహోపవేతంలా ప్రారంభించిన అమరావతిని కావాలనే అడ్డుకున్నారు. నిన్నటి దాక మూడు రాజధానుల పాట పాడిన వైసీపీ, నేడు హైదరాబాద్ ఉమ్మడి రాజధాని అని అంటుంది. పక్క రాష్ట్రాల దగ్గర రాజధానిని కావాలి అని అడుక్కునే స్థాయికి ఏపీని దిగజార్చింది టీం సైకో. మూడు రాజధానుల పేరుతో ఏపీని నిలుపు దోపిడి చేసింది జగన్ అండ్ కో... ఈ ఐదేళ్లలో దోచుకోవడం, దాచుకోవడం తప్ప జగన్ రెడ్డి చేసింది ఏమీ లేదు. రాజధాని లేని రాష్ట్రంగా ఏపీని నిలబెట్టిన ఘనత జగన్ రెడ్డి దే నని కన్నా లక్ష్మీనారాయణ తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు.



## వైసీపీ నుండి పెద్ద ఎత్తున జనసేనలోకి చేరిక

నూజెండ్ల మేజర్‌న్యూస్

ఎన్నికలు సమీపిస్తుండడంతో వినుకొండ నియోజకవర్గం లోని నూజెండ్ల మండలంలో రాజకీయ సమీకరణాలు రోజు రోజుకు వేగంగా మారుతున్నాయి. ఎవరు ఏ పార్టీ లో ఉన్నారో..? ఎప్పుడు ఏ పార్టీలో చేరతారో అర్థం కావడం లేదు. ముఖ్యంగా వైసీపీ నుండి పెద్ద ఎత్తున జనసేనలోకి చేరుతున్నారు.మండల జనసేన పార్టీ ఉపాధ్యక్షుడు పసుపులేటి రజబాబు అధ్యక్షతన కార్య క్రమంలో మండల కార్యదర్శి చంద్ర శివ ఆధ్వర్యంలో ముక్కెళ్ళపాడు గ్రామంలో వైసిపి నుండి 20 కుటుంబాలు జనసేన పార్టీలోకి చేరాయి. వారందరికీ వినుకొండ నియోజవర్గ జనసేన పార్టీ సమన్వయకర్త కొంజేటి నాగ శ్రీను చేతుల మీదుగా పార్టీ కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. ఈసందర్బంగా నాగశ్రీను మాట్లాడుతూ పార్టీలో చేరిన ప్రతి ఒక్క కార్యకర్తకు సముచిత స్థానం ఉంటుందని అదేవిధంగా పార్టీలో చేరిన ప్రతి ఒక్కరూ పార్టీ గెలుపు కోసం కృషి చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలోజిల్లా లీగల్ సెల్ ప్రధాన కార్యదర్శి నక్కా రమణ రావు, వినుకొండ నియోజకవర్గం జనసేన పార్టీ అధికార ప్రతినిధి పారెళ్ళ అభిమన్యు, శావల్యాపురం మండల అధ్యక్షుడు అడపాల అనిల్ కుమార్, వినుకొండ మండల అధ్యక్షుడు గండికోట మణికంఠ, పట్టణ అధ్య క్షుడు యూసఫ్ పటాన్, సీనియర్ నాయకుడు తుమ్మ అనిల్ జనసేనపార్టీ గ్రామ నాయకులు, మండల నాయ కులు, పట్టణ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలు



వినుకొండ మేజర్‌న్యూస్

పట్టణంలోని వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నందు శ్రీశ్రీశ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ 285వ జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. కార్యక్ర మానికి ముఖ్యఅతిథిగా వినుకొండ శాసనసభ్యులు బొల్లా బ్రహ్మనాయుడు తనయుడు యువ నాయకులు బొల్లా గిరిబాబు పాల్గొన్నారు. సేవాలాల్ మహారాజ్ చిత్ర పటానికి పూలమాలలు పూజా కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. అనంతరం భోగ్‌భండార్ పూజా కార్య క్రమం నిర్వహించారు. కార్యక్రమంలో యువనాయ కులు బొల్లా గిరిబాబుతో పాటు సుగాలీ సోదరులు, పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# వ్యాపారులకు వేధింపుల్లేని స్వేచ్ఛాయుత వాతావరణం తెస్తాం: ప్రత్తిపాటి



చిలకలూరిపేట మేజర్ న్యూస్.

రాష్ట్రంలో అయిదేళ్లుగా జగన్ ప్రభుత్వం అరాచకాలతో విసిగివేసారిపోయిన వర్తక, వ్యాపార వర్గాలకు త్వరలోనే ఆ కష్టాల నుంచి విముక్తి లభిస్తుందన్నారు మాజీమంత్రి, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ప్రత్తిపాటి పుల్లారావు. చిన్నా, పెద్ద అందరు వ్యాపారుకు వేధింపుల్లేని స్వేచ్ఛాయుత వాతావరణం కల్పిస్తామని ఆయన భరోసాని చ్చారు. చిలకలూరిపేట పట్టణంలోని చలివేంద్రం బజారులో శుక్రవారం సాయంత్రం నిర్వహించిన బాబు ష్యూరిటీ- భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో ప్రత్తిపాటి పుల్లారావు పాల్గొన్నారు. దుకాణాలకు వెళ్లి తెదేపా మినీ మేనిఫెస్టో కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వ్యాపారులు ప్రత్తిపాటితో గోడు వెళ్లబోసుకున్నారు. గడి చిన అయిదేళ్లుగా భయంభయంగానే వ్యాపారాలు చేసుకో వాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం నిర్వహించిన వ్యాపార వర్గాలతో సమావేశంలో ప్రత్తిపాటి మాట్లాడుతూ మరో రెండు నెలల్లో వారికి ఆ బాధలన్నీ తీరిపోతాయన్నారు. తెదేపా హయాంలో వ్యాపారులు స్వేచ్ఛగా ఉండేవారు. అలాంటి పరిస్థితి నుంచి ఒక్క ఛాన్స్ అంటూ వచ్చిన జగన్ ప్రభుత్వంలో చెత్త పన్ను, బోర్డు పన్ను, విద్యుత్ ఛార్జీలు, ప్రొఫెషనల్ ట్యాక్స్‌లను పెంచి వేధిస్తున్నారని అన్నారు. తెదేపా అధికారంలోకి రాగానే ఆర్యవైశ్య కార్పొరేషన్‌ను బలోపేతం చేస్తామన్నారు. రకరకాలుగా వేధింపులకు గురిచేస్తున్న జగన్ సర్కారును గద్దె దింపి... తెలుగుదేశం - జనసేన కూటమి ప్రభు త్వం ఏర్పాటు దిశగా చిరువ్యాపారులు, వాణిజ్యవర్గాలన్నీ ఏకతాటిపైకి రావాలని ఆయన సూచించారు. కొత్త ప్రభుత్వంలో వారి ఆస్తులకు పూర్తి రక్షణ కల్పిస్తామని ప్రత్తిపాటి హామీ ఇచ్చారు. కార్యక్రమంలో తెదేపా, జనసేన పార్టీల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## తిరునాళ్ళ కోసం బందోబస్తు పరిశీలన



న్యూజండ్ల మేజర్‌న్యూస్:

మండలంలోని పుచ్చనూతాల పంచాయితీ పరిధిలోని రవ్వ వరం గ్రామంలో వెంచేసిన శ్రీ కొండ గురునాథ స్వామి తిరుణాల ఈనెల 24 వ తారీఖున జరుగుతున్న సందర్భంగా బందోబస్తు ఏర్పాట్లు నూ పరిశీలిస్తున్న ఎస్సై లక్ష్మీనారాయణ రెడ్డి. ఏఎస్ఐ కోటిరెడ్డి మరియు సిబ్బంది పాల్గొని తిరణాల ఏర్పాట్లు పరిశీలిస్తున్నారు. ఈ సందర్భంగా అయినవోలు ఎస్సై లక్ష్మీనారాయణ రెడ్డి మాట్లాడుతూ విద్యుత్ ప్రభలు నిర్మించుకునే వాళ్ళు ముందుగా అనుమతి తీసుకోవాలని అన్నారు. అలాగే భక్తులు సౌకర్యార్థం కొండమీద మరియు కొండ కింద ప్రాంతంలో తగిన ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు.

# కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలి



చిలకలూరిపేట మేజర్ న్యూస్

కార్మిక, రైతాంగ విధానాలు అనుసరిస్తున్న కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలని పలు పార్టీలు, ప్రజా సంఘాలకు చెందిన నాయకులు కోరారు. సంయుక్త కిసాన్ మోర్చా- కార్మిక సంఘాల ఐక్యవేదిక ఇచ్చిన పిలుపులో భాగంగా గ్రామీణ బంద్- పారిశ్రామిక సమ్మెలో భాగంగా శుక్రవారం పట్టణంలో భారీ నిర్వహించారు. సీపీఐ కార్యాలయం నుంచి బయలు దేరిన ర్యాలీ భాస్కర్‌సెంటర్, చౌత్రాసెంటర్, మెయిన్‌బజార్, గడియారస్తంబం సెంటర్ మీదుగా కళామందిర్ సెంటర్ చేరుకుంది. అక్కడ మానవ హారాన్ని నిర్వహించిన అనంతరం కార్యక్రమాన్ని ఉద్దేశించి పలువురు నాయకులు మాట్లాడారు. ఈ సభకు ఏపీ రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు తాళ్లూరి బాబురావు, సీఐటీయూ మండల అధ్యక్షుడు పేరుబోయిన వెంకటేశ్వర్లు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఇచ్చిన ఏ ఒక్క హామీని అమలు చేయలేదని , వ్యవసాయం, పరిశ్రమలు, విద్యుత్, అటవి సంపదలను అదాని, అంబానీ తదితర కార్పొరేట్ కంపెనీలకు అప్పగిస్తుందని ఆరోపించారు. కార్పొరేట్ కంపెనీల లాభాలకు అటంకంగా ఉన్నాయని కార్మిక చట్టాలను రద్దు చేసి నాలుగు కార్మిక కోడ్ తెచ్చిందన్నారు. రైతాంగ ఉద్యామానికి తలవంచి వ్యవసాయ నల్ల చట్టాలను రద్దు చేసి మరోక రూపంలో వాటిని అమలు చేయాలని చూస్తున్నదని ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న రైతన్న కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలపై సమరశీల పోరాటాలకు సిద్ధం కావల్సిన అవసరం ఉందని పిలుపు నిచ్చారు. మోడీ కార్పొరేట్ అనుకూల, రైతు, కార్మిక వ్యతిరేక విధానాలను ఓడించేందుకు సిద్ధపడాలని కోరారు. రైతుల పంటలకు గిట్టుబాటు ధర చట్టాన్ని చేయాలని, కార్మికులందరికీ కనీస వేతనం 26,000 చెల్లించాలని, ఉపాధి హామీ పథకాన్ని 200 రోజులకు పెంచి రోజు వేతనం రూ. 600చెల్లించాలని, కౌలు రైతులకు భూ యజమానితో సంబంధంలేకుండా పంట రుణాలు, గుర్తింపు కార్డులు ఇవ్వాలని, అధిక ధరలు తగ్గించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సీపీఐ ఏరియా కార్యదర్శి నాగభైరు రామసుబ్బాయమ్మ, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి ఎం రాధాకృష్ణ, నల్లమడ రైతు సంఘం కన్వీనర్ డాక్టర్ కొల్లా రాజమోహనరావు, కౌలు రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వై రాధాకృష్ణ, ఏపీ మహిళా సంఘం ఏరియా కార్యదర్శి చెరుకుపల్లి నిర్మల, నవతరం పార్టీ జాతీయ అధ్యక్షుడు రావు సుబ్రమణ్యం, ఏఐటీయూసీ ఏరియా అధ్యక్ష కార్యదర్శులు పేలూరి రామారావు, దాసరి వరహాలు, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు కె చెంచయ్య, బి చినయోగయ్య, పి చిన పోలయ్య,భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు కాసా సాంబయ్య, తుబాటి సుభాని, వివిధ ప్రజా సంఘాలు, పార్టీలకు చెందిన నాయకులు నాయుడు శివకుమార్, షేక్ అల్లాబక్షు, బి భగత్ సింగ్, బి శ్రీనునాయక్, ముత్తయ్య, లక్ష్మాధికారి, చౌటుపల్లి నాగేశ్వరరావు, ఆశావర్కర్లు, అంగవాడీలు తదితరులు పాల్గొన్నారు.